


# విజయభాను





విశాఖపట్నం, మంగళవారం 14-07-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 265 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఉద్యోగులకు సకాలంలో

# జీతాలు అందించాలి

### పర్మినెంట్ ఉద్యోగస్తుల్లాగానే వారికి సామాజిక, ఆరోగ్య భద్రత

### కాంట్రాక్ట్ ఉద్యోగులపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గ్రీన్ ఛానల్లో పెట్టి వారికి నిర్ణీత సమయానికి జీతాలు అందించాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల్లాగానే వారికి సామాజిక, ఆరోగ్య భద్రత కల్పించే దిశగా అధ్యయనం చేయాలని, దీనికి సంబంధించి పూర్తి వివరాలు తనకు అందించాలని సీఎం అధికారుల్ని ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలతో పాటు, వివిధ సొసైటీలు, విశ్వవిద్యాలయాల్లోని కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాల విడుదలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగుల స్థితిగతులపై క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. సీఎస్ నీలం సాహ్ని, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్, జీఏడీ సర్వీసెస్ సెక్రటరీ శశిభూషణ్, కార్మిక శాఖ కార్యదర్శి ఉదయలక్ష్మి, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ మల్లికార్జున్ ఈ సమీక్షలో పాల్గొన్నారు.

వివిధ ప్రభుత్వ విభాగాల్లోని కాంట్రాక్టు ఉద్యోగులు, వారి జీతాలు, స్థితిగతులపై ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు, సొసైటీలు, యూనివర్సిటీల్లో పని చేస్తున్న సుమారు 54 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు గత ప్రభుత్వం చేసిందేమీ లేదని సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఎన్నికలకు ముందు మినిమం టైం స్కేల్‌పై హడావుడిగా టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో అమలు బాధ్యతను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకుందని

తరువాయి 2లో..

## సుందర్ పిచాయ్-ప్రధాని మోదీ భేటీ!

### వర్చువల్ భేటీలో విస్తృత అంశాలపై చర్చ



దిల్లీ : గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం భేటీ అయ్యారు. వర్చువల్ పద్ధతిలో జరిగిన సమావేశంలో రైతులు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించే విషయాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ప్రధాని నరేంద్రమోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రపంచాన్ని పట్టిపీడిస్తోన్న కరోనా వైరస్‌తోపాటు ఈ సంక్షోభం వల్ల వచ్చిన నూతన పనిసంస్కృతిపై కూడా చర్చించామని వెల్లడించారు.

సుందర్ పిచాయ్‌తో జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిసాయి. విస్తృత అంశాలపై ఇరు వురం చర్చించుకున్నాం. ముఖ్యంగా దేశ రైతులు, యువకులు, పారిశ్రామికవేత్తల జీవితాలను మార్చగలిగే సాంకేతిక శక్తిని పెంచే మార్గాలపై చర్చించాం. క్రీడల వంటి రంగాలపై ఈ మహమ్మారి వల్ల ఎదురవుతున్న సవాళ్లపై మాట్లాడు కున్నాం. సమాచార భద్రత, సైబర్ సేఫ్టీ ప్రాముఖ్యతల గురించి మాట్లాడ ుకున్నాం' అని ప్రధాని ట్విటర్లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్య, అభ్యాసం, డిజిటలైజేషన్‌తోపాటు మరెన్నో రంగాల్లో గూగుల్ చేస్తోన్న ప్రయత్నాలను తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని ట్విటర్‌లో వెల్లడించారు. ప్రధాని ట్వీట్‌పై స్పందించిన పిచాయ్, డిజిటల్ ఇండియా కోసం మీ ఆలోచనలు ఆశాజనకంగా ఉన్నాయి. దానిలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందని బదులిచ్చారు. ఆ ప్రయాణంలో భాగంగా తాము చేపట్టే తదుపరి అంశాలను రాబోయేరోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు.

## నెగటివ్ వస్తే.. మళ్లీ పరీక్షలు చేయండి

### ఏపీ ప్రభుత్వం ఆదేశాలు



అమరావతి: కరోనా అనుమానితుల పరీక్షలకు ర్యాపిడ్ యాంటీజెన్ కిట్లు వాడాలని ఏపీ వైద్యారోగ్య శాఖ కోరింది. జిల్లాలకు 20 వేల చొప్పున ర్యాపిడ్ యాంటీజెన్ టెస్టు కిట్లను పంపినట్లు వెల్లడించింది.యాంటీజెన్ పరీక్షలో పాజిటివ్ తేలితే వెంటనే చికిత్స ప్రారంభించాలని సూచించింది. సదరు రోగిని ఐసోలేట్

తరువాయి 2లో..

## ఉపాధి హామీలో ఏపీ నంబర్‌వన్..

### కరోనా కాలంలో రూ.4 వేల కోట్ల వేతనాలు చెల్లింపు

### పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ గిరిజా శంకర్



విజయవాడ: ఉపాధి హామీ పనుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా నిలిచిందని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ గిరిజా శంకర్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 14 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా పని కల్పించామని, కరోనా కష్టకాలంలో అత్యధికంగా ఉపాధి కల్పించగలిగామని ఆయన వెల్లడించారు.

"ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టార్గెట్ మేరకు 57 లక్షల మంది కూలీలకు పని కల్పించాం. జూన్ ఒక్క

తరువాయి 2లో..

## చంద్రబాబు విషం కక్కుతున్నారు

### - వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు



కాకినాడ: గోదావరిలో లేని వరదలను ఉన్నట్లు తప్పుడు కథనాలను రాస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. సోమవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పాత ఫొటోలను ప్రచురించి ప్రజలను ఆ పత్రిక భయాందోళనలకు గురి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో జలకళ సంతరించుకుందన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తులు రైతులు సంతోషంగా ఉంటే సహించలేరని, అలాంటి వారు పత్రికల ద్వారా విషం కక్కుతున్నారని దుయ్య బట్టారు.

**అసలు మీ దారి ఎటూ..**


"గోదావరి వరద పై ఓ అసత్య కథనాన్ని ప్రచురించడం దారుణం. గడచిన 3, 4 దశాబ్దాల్లో లేనంతంగా వరద గత ఏడాది గోదావరి, కృష్ణ నదులలో వచ్చింది. అన్నింటిని సమీక్షించి..ఈ ఏడాది ముందస్తుగా అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంది. పోలవరం కాంట్రాక్టర్లకు కాసులు కురిపించాలని చంద్రబాబు చేసిన నిర్వాకం వల్లే కాఫర్ డ్యామ్ వల్ల గత ఏడాది గోదావరికి ముంపు అధికమైంది. ఆయన చేసిన పని వల్ల ఆనాడు వరద గ్రామాల్లో సహాయక చర్యలు అందించడానికి 108,104 వాహనాలు లేవు. కానీ ఇవాళ.. వరద ముంపు గ్రామాల్లో సచివాలయం ఉద్యోగులు ఉన్నారు. సహాయక చర్యలు అందించేందుకు 108,104 వాహనాలు ఉన్నాయి.

గత ఏడాది వరదలకు ముంపు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా విద్యుత్ స్తంభాలను 11.5 మీటర్ల ఎత్తుకు మార్చాం. అసలు మీదారి ఎటూ అని అడుగుతున్నా"

తరువాయి 2లో..

## టీటీడీ నష్టాల్లో ఉంది.. ఆదుకోండి

### కేంద్ర ఆర్థిక మంత్రికి వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి



ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సోమవారం భేటీ అయ్యారు. టీటీడీ వద్ద ఉన్న పాత నోట్లు, భక్తుల కానుకలను డబ్బుల రూపంలో మార్చేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. పోలవరం, వెనుకబడిన జిల్లాలకు నిధులు వెంటనే ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. లాక్‌డౌన్ కారణంగా టీటీడీకి రెవెన్యూ లేదని, కష్టాల్లో ఉన్న సంస్థను ఆదుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రికి వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కాపు ఉద్యమం నుంచి తప్పుకొంటా

### మాజీ ఎంపీ, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం

వార్త 8లో

## కోవిడ్ ఔషధం ధర 27% తగ్గించిన గ్లెన్‌మార్క్

ముంబయి: ఫాబిఫ్లూ బ్రాండ్‌పేరుతో కొవిడ్-19 చికిత్సకు ఉపయోగిస్తున్న ఫవిపిరవిర్ ఔషధం ధరలు తగ్గిస్తున్నామని గ్లెన్‌మార్క్ ఫార్మాసూటికల్స్ ప్రకటించింది. ఒక్కో గోలికి దాదాపుగా 27% వరకు ధర తగ్గించామని తెలిపింది. ఫలితంగా రూ.103 బదులు రూ.75కే వినియోగదారులకు తమ ఔషధం అందుబాటులోకి వస్తుందని వెల్లడించింది. స్వల్ప, మోతాదు కరోనా లక్షణాలున్న బాధితులకు దీనిని వినియోగిస్తున్నారు. ధరను తగ్గించిన విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో గ్లెన్‌మార్క్ వివరించింది. 'భారత్‌లోని గ్లెన్‌మార్క్ కేంద్రాల్లో అత్యుత్తమ పద్ధతుల్లో ఔషధాలను తయారు చేస్తుండటంతో ధర తగ్గించేందుకు వీలు కలిగింది. ఇప్పుడా ప్రయోజనాలను దేశంలోని బాధితులకు బదిలీ

తరువాయి 2లో..




# 'గిరిజనులకు మెరుగైన వైద్యమే లక్ష్యం'

### ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



పశ్చిమ గోదావరి: జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న మెడికల్ సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ముత్యాలు రాజుకు ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీలో వెంటనే మొబైల్ ఎక్సరే యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. బుట్టాయిగూడంలో 10 ఎకరాలు స్థలంలో రూ. 75 కోట్లతో మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 7 ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కరోనా చికిత్సను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు రూ.11,400 కోట్లు కేటాయించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడమే లక్ష్యం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా అదనగా మరో 16 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.కరోనా నియంత్రణకు ప్రజలు సహకరించాలి:

పర్యటనలో భాగంగా పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయిగూడే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. అనంతరం బుట్టాయిగూడం కమ్యూనిటీ హాస్పిటల్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో మళ్లీ ఏజెన్సీకి వస్తానని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలో అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. వైద్యం అందించడంలో ఆలస్యం వహిస్తే అధికారులే బాధ్యత వహించాలని తెలిపారు. వర్ష కాలంలో అంటు వ్యాధులు ప్రభలకుండా ముందస్తూ జాగ్రత్త లు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. కరోనా నియంత్రణకు ప్రజలు సహకరించాలని మాస్కులు ధరించి, భౌతిక దూరం

తరువాయి 2లో..

# యానాంలో 37కు చేరిన పాజిటివ్ కేసులు

యానాం : యానాం: నియోజకవర్గంలో సోమవారం కొత్తగా 10 పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడంతో మొత్తం వైరెస్ కు గురైనవారి సంఖ్య 37 కు చేరుకుంది . కొత్తగా నమోదయిన ప్రాంతాలు దొమ్మేటిపేట -4, బాలయోగి కోలనీ -5 . హైద్రాబాద్ నుంచి వచ్చిన క్వారంటైన్ లో ఉన్న మహిళ ఒకరు గా అధికారులు విలేకరులకు తెలిపారు. ఈ నేపద్యంలో బాధిత నివాసిత ప్రాంతాలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించి అక్కడి చేపట్టవలసిన కార్యక్రమాలు గూర్చి ఆయా శాఖల అధికారులుకు ఆదేశాలు జారీచేశారు.

మున్సిపల్ సిబ్బంది పారిశుద్య కార్య క్రమాలును ముమ్మరంగా చేపట్టాలని కోరారు. కనకాలపేటకు చెందిన బాలుడు. ఇప్పటికే కోలుకుని హెూమ్ క్వారంటైన్ లో ఉండగా మిగతావారు యానాం జిజిహెచ్, అమలాపురం కిమ్స్ లో చికిత్స పొందుతున్నారు.

# ఆత్మీయ సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం 4 వార్డు రామ జోగి అగ్రహారం లో ఎస్సీ సెల్ ఆత్మీయ సమావేశం నగర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కోడూరు సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షుడు మేడపాటి రవీందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎస్సీ లకి ఎన్నో విధాలుగా లోన్స్ , ఎడ్యుకేషన్, జాబ్స్ పరంగా ఎన్నో విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. అంతే కాకుండా దేశం కోసం అహర్నిశలు నరేంద్ర మోడీ శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కె.ఎన్.పి చక్రవర్తి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో నగర ఎస్సీసెల్ మోర్చా అధ్యక్షుడు సి.హెచ్.రాంబాబు అల్బా ,వి. అప్పారావు ఎన్. దుర్గాప్రసాద్, శంకర్ రావు, ఉప్పాడ అప్పారావు,వాసుపల్లి శ్రీహరి, ప్రసాద్ పట్నాయక్, డాక్టర్. సత్తరవు వాయునందనరావు, బత్తిన వెంకట్ రమణ,ధోని నాగరాజు, గనివాడ పార్వతి, సత్యనారాయణ రెడ్డి, పంపాని శ్రీధర్,వి.సాయిరాం, కె. రామానాయుడు, రాజ్ పురోహిత్ కుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ వైజాగ్ సంస్థ 5వ వార్షికోత్సవం

భీమునిపట్నం : శంకర్ దేవర స్థాపించిన యంగ్ వైజాగ్ సొసైటీ 5వ వార్షికోత్సవం ప్రభ చిల్డ్రన్ హెూమ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ శంకర్ దేవర మాట్లాడుతూ విశాఖ కు చెందిన తను బిఎస్సీ చదివిన ను సోషల్ వర్క్, సినిమాలు తీయడమన్నా ఇష్టమనీ చెప్పారు.తన స్నేహితులతో కలిసి ఎన్నో అనాధులకు సేవలు అందించినట్లు చెప్పారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఒక ప్లాట్ ఉండాలనే ఉద్దేశ్యం తోనే 2015లో ఈ సంస్థ స్థాపించినట్లు తెలిపారు. అంతేకాకుండా తన దర్శకత్వంలో భీమునిపట్నం అనే టెలిఫిల్మ్ వచ్చినట్లు అన్నారు.

తల్లిదండ్రులు నలుగురికి సహాయం చేయు అని ప్రోత్సహించడం వలనే ఈ సేవ చేస్తున్నాననీ, ఈ విషయంలో తన తల్లిదండ్రు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాయమాటలు చెప్పి వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారు

### భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు




భీమునిపట్నం: రాష్ట్రంలో ఉండే సామాన్యుల దగ్గరనుండి అన్ని వర్గాల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. సోమ వారం టిడిపి కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ విలేఖరుల సమావేశం నిర్వ హించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో ఉండే సామాన్యుల దగ్గర నుండి అన్ని వర్గాల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, ఇది వైసీపీ ప్రభుత్వం యొక్క ఘనకార్యమని

గంటా నూకరాజు ఎద్దేవ చేశారు. పేద ప్రజలకు ఇళ్లపట్టాలు ఇస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేటివరకు మాయ మాటలు చెప్పి ప్రతీ లబ్దిదారుడుని మోసం చేస్తున్నారని గంటా నూకరాజు అన్నారు.సచివాలయంలో ఇళ్ల పట్టాల లబ్ధిదారుల జాబితా రోజు కొకటి పెట్టి గందర గోళానికి గురి చేస్తున్నారని మొదటిసారి పెట్టిన జాబితాలో ఉన్న వారి పేర్లు రెండవ జాబితాలో లేకపోవడం, రెండవ జాబితాలో ఉన్న లబ్ధిదారుల పేర్లు మూడవ జాబితాలో లేకపోవడం దారుణమని . గత ప్రభుత్వం ఉండేటప్పుడు సుమారుగా 10 లక్షల ఇళ్ళు టిట్కో ద్వారా నిర్మించారని, నాలుగు లక్షల ఇళ్ళ వరకు పూర్తయినవి అవి లబ్దిదారులకు ఇచ్చారని అన్నారు. మిగిలిన ఇళ్లు 80 నుండి 90 శాతానికి పూర్తయి ఉన్నాయని వాటిని ఆయా లబ్దిదారులకు ఇవ్వకుండా పట్టాల పేరుతో ఇళ్ల నిర్మాణానికి పనికిరాని స్థలాలను ఎంపిక చేసి పేద ప్రజలను మోసం చేస్తున్నారని గంటా నూకరాజు అన్నారు.

టిట్కో ద్వారా నిర్మించిన ఇళ్ల యొక్క లబ్ధిదారుల ఎంపిక చిత్త శుద్ధితో అప్పటి అధికారులు తయారు చేశారని టిట్కో ఇళ్లకోసం భీమిలి జోన్ లో 290 మంది లబ్దిదారులు డీడీలు కట్టారని, వీరందరూ ఇళ్ళు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని, ఇవి ఇవ్వకుండా ఇళ్ల పట్టాల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తు న్నారని అన్నారు. అప్పులు చేసుకొని డీడీలు కట్టిన వారికి ఇళ్ళు ఇవ్వకుండా పట్టాల పంపిణీ అనిచెప్పి మోసం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇది ఇలా ఉండగా డీడీలు కట్టిన వారిని కూడా అనర్హుల జాబితాలో ఉంచారని, గత ప్రభుత్వ%శీ%లో అర్హులైన వారు ప్రభుత్వ%శీ% మారేసరికి అనర్హులుగా ఎలా మారారని, ఇది అధికారుల లోపమా లేక ప్రభుత్వ పెద్దల నిర్వాకమా అని నూకరాజు ప్రశ్నించారు. ఈ విషయమై అధికారులు కూడా పునరాలోచించాలని , డీడీలు కట్టిన వారిని, హెూసింగ్ ద్వారా ఇళ్లులు కట్టుకొనే వారిని టీడీపి సానుభూతి పరులు అని ముద్రవేసి ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం తగదని అన్నారు. లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులకు గురైనా తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకునేది లేదని గంటా నూకరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, సంకురుబుక్త జోగారావు, కాసరపు ఎల్లాజి, వాడ మొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, మట్టా దాసు, కుప్పిల గురుమూర్తి, కందుల సుందర్ రావు, అల్లిపిల్లి సతీష్, , తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 123 ఆర్జీలు

- కరోనా కారణంగా ఫోన్ ద్వారా స్పందన కార్యక్రమం
-ప్రతి సోమవారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఆర్జీల స్వీకరణ
- 08942 240605, 240606,9491222122 నంబర్లకు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు



శ్రీకాకుళం : సోమవారం ఫోన్ ద్వారా నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 123 ఆర్జీలు అందాయని జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి తెలిపారు. కోవిడ్ 19 కారణంగా వైరస్ వ్యాప్తి చెందకుండా భౌతికంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యామ్నా యంగా ప్రతి సోమవారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఫోన్ ద్వారా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మొత్తం 123 ఆర్జీలు ఫోన్ ద్వారా వచ్చాయని ఇందులో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 33 ఆర్జీలతోపాటు ఇతర శాఖలకు చెందిన 90 ఆర్జీలు అందాయని చెప్పారు.

## జనసేనాపార్టీని వైకాపా భయపెట్టే అవసరం లేదు

*-గాజువాక మహిళా విభాగం అధ్యక్షులు పల్లా చినతల్లి*



గాజువాక: అసెంబ్లి ఎన్నికల్లో ఒక్క సిట్ కే పరిమితమైన జనసేనాపార్టీని 151 సీట్ల తో ఘన విజయం సాదించిన వైకాపా బయపెడుతుందని అనడం హాస్యాస్పదంగా ఉందని మాజీ కార్పొరేటర్, గాజువాక వైకాపా మహిళ విభాగం అధ్యక్షులు పల్లా చినతల్లి అన్నారు. ప్రభుత్వ పథకాలు వైకాపా శ్రేణులకే అని జనసేనాపార్టీ నేత కోన తాతారావు చేసిన విమర్శలకు గాజువాక వైకాపా మహిళా విభాగం అధ్యక్షులు పల్లా చినతల్లి స్పందించారు. సోమవారం జీవీఎంసీ67వార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పల్లా చినతల్లి మాట్లాడుతూ జనసేనాపార్టీ గాజువాక కన్వీనర్ కోన తాతారావు చేసిన విమర్శలను ఖండించారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు పంపిణీ జరుగుతున్నాయని, అనుమానం ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అన్ని ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతున్నాయని అన్నారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. విమర్శలు చేసేముందు విషయం తెలుసుకుని మాట్లాడాలని ఎద్దేవాచేశారు. అసలు గాజువాక లో జనసేనాపార్టీ ఉందా అని ప్రేశ్నించారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాపా పై విమర్శలు మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీరుస్తూ.. ఆపద్బాంధవుడవుతూ..

పెద్దమనసు చాటుకుంటున్న చాపా బాలకృష్ణ

అన్నార్తులకు ఆపన్నహస్తం అందిస్తున్న చాపా ఛారిటబుల్ ట్రస్టు



విశాఖపట్నం : ఆకలితో అలమటిస్తున్న వ్యక్తికి మనకున్నదాంట్లో పట్టెడన్నం పెడితే చాలు.. పేదల కడుపునింపితే చాలు. ఆ మానవత్వం మనలో ఉంటే.. పక్కవాడి ఆకలి తీర్చడానికి దేవుడు ఎన్నో దారులు చూపిస్తాడు. ఈ సిద్ధాంతాన్నే నమ్ముకున్న వ్యక్తి.. విశాఖకు చెందిన చాపా బాలకృష్ణ. పేదల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో చాపా చారిటబుల్ ట్రస్టును స్థాపించి.. ఉన్నంతలో తన వంతు సాయం అందజేస్తున్నారు. ఏళ్ల తరబడి.. పేదలకు అన్నదానం చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నా.. ఏమాత్రం వెనుకంజ వేయకుండా తనకున్నదాంట్లో పది మంది ఆకలి తీరుస్తున్నారు. తాజాగా.. లాక్ డౌన్ వల్ల పస్తులతో అలమటిస్తున్న అభాగ్యులకు ఆపద్బాంధవుడవుతూ.. అన్నార్థులకు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ మొదలుకొని.. రైల్వే స్టేషన్ వరకూ రోడ్డుకు ఇరువైపులా వందలాది మంది నిరాశ్రయులెంతోమంది ఉన్నారు. ఇలా.జ. ఆకలితో అలమటిస్తూ ఉన్నవారందర్నీ గుర్తించి.. నిత్యం ఏదో రూపంలో ఆహారం అందజేస్తూ బాలకృష్ణ వారిని ఆదుకుంటున్నారు. తాజాగా ఆదివారం సాయంవేళలో.. 300 మందికి ఆహారాన్ని అందజేశారు. బాలకృష్ణతో పాటు నాక్ డీడీ రవికుమార్, న్యూస్ 99 ఎడిటర్ దొండా రమేష్, సీనియర్ జర్నలిస్టు బొప్పన రమేష్, ప్రముఖ వైద్య సలహాదారు పైలా సత్యనారాయణ, చిట్టిబాబు తదితరుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇలాంటి కార్యక్రమాలను చాపా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరంగా బాలకృష్ణ కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. ట్రస్టు ఆధ్వర్యంలోనే.. ఎందరో పేదలను కాశీయాత్రకు సైతం ఉచితంగా తీసుకెళ్లి.. తీసుకొస్తూ పేదల మెమోల్లో ఆనందాన్ని నింపుతున్నారు. కొంత మంది దాతల సాయంతో సమాజ హితంలో తన వంతుగా బాలకృష్ణ పలు కార్యక్రమాలు చేపడుతూ శభాష్ అనిపించుకుంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించాలి

సమావేశంలో చర్చకు వచ్చింది. దీని వల్ల రాష్ట్ర ఖజానాపై రూ.1000 కోట్ల భారాన్ని ఈ ప్రభుత్వం మోస్తోందని అధికారులు వెల్లడించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2019, జూలై నుంచి మినిమం టైం స్కేల్ అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీని ఫలితంగా మార్చి 31, 2017 న ఉన్న జీతాలు.. జులై, 2019 నాటికి 88 శాతం నుంచి 95 శాతం వరకు పెరిగాయి. జూనియర్ లెక్చరర్‌కు రూ.19,050 ఉన్న జీతం 2019 జులై నాటికి 95 శాతం పెరిగి రూ.37,100 అయింది. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) జీతం రూ.14,860 నుంచి 88 శాతం పెరిగి రూ.22,290 అయ్యింది. సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) జీతం రూ.10,900 నుంచి 95 శాతం పెరిగి రూ.21,230 అయ్యింది. స్కూల్ అసిస్టెంట్ జీతం రూ. 10,900 నుంచి 95 శాతం పెరిగి జులై , 2019 నాటి నుంచి రూ. 21,230 అయిందని అధికారులు సీఎంకు వివరించారు.

## నెగటివ్ వస్తే.. మళ్లీ పరీక్షలు చేయండి

చేయాలని కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలకు సూచించింది. కరోనా లక్షణాలు ఉండి యాంటీజెన్ పరీక్షలో నెగటివ్ వస్తే ఆర్టీపీసీఆర్ చేయాలని ఆదేశించింది. అందులోనూ నెగటివ్ వస్తే మరోమారు రియల్ టైమ్‌లో ఆర్టీపీసీఆర్ చేయాలని కోరింది. హైరిస్కు కేసులు గల ప్రాంతాలు, కంటైన్మెంట్ జోన్లలో విరివిగా పరీక్షలు చేయాలని సూచించింది. వ్యాధి లక్షణాలు కలిగి కరోనా నెగటివ్ ఫలితాలు వచ్చినా పరీక్షించాలని కోరింది. గర్భిణిలు, శస్త్రచికిత్స చేయాల్సిన రోగుల పరీక్షకు, ఆస్పత్రుల్లో చేరేటప్పుడు అనుమానితుల పరీక్షలకు ఈ కిట్లు వాడాలని ఆదేశించింది.

## ఉపాధి హామీలో ఏపీ నంబర్‌వన్..

నెలలోనే అత్యధికంగా 8 కోట్ల పని దినాలు కల్పించాం. కరోనా కాలంలో పని కల్పించి రూ.4 వేల కోట్ల వేతనాలు చెల్లించామని" ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, నాడు - నేడు పాఠశాలల పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్తుల నిర్మాణంలోనూ దేశంలోనే ఏపీని నంబర్‌వన్ స్థానంలో నిలిపామని, పారదర్శకంగా వేతనాల చెల్లింపుల్లోనూ అందరికంటే ముందజలో ఉన్నామని గిరిజా శంకర్ వెల్లడించారు.

## చంద్రబాబు విషం కక్కుతున్నారు

అంటూ కన్నబాబు నిలదీశారు.

**ఆ తప్పుడు లెక్కలు ఎవరిచ్చారు..**

చంద్రబాబు అబద్ధాల ఫ్యాక్టరీకి యనమల అప్రకటిత అధ్యక్షుడని.. అసమానతలు, అసత్యాలను ఆయన ప్రచారం చేస్తున్నారని కన్నబాబు ధ్వజమెత్తారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం రద్దు చేసిందని యనమల చెబుతున్న రూ.18120 కోట్ల తప్పుడు లెక్కలు ఎవరిచ్చారు అని కన్నబాబు ప్రశ్నించారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు రూ.42603 కోట్లు ఇచ్చాం. 3.9 కోట్ల మందికి ప్రయోజనం కలిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 21 పథకాలు అమలు చేస్తోంది. ఏ పథకాన్ని రద్దు చేశామో యనమల చెప్పాలి?. బురద చల్లితే ప్రభుత్వమే కడుక్కుంటుందన్న ధోరణితో యనమల మాట్లాడుతున్నారని మంత్రి కన్నబాబు నిప్పులు చెరిగారు. 3 లక్షల ఉద్యోగాలు తొలగించామని కళా వెంక్రటావ్ అంటున్నారు. ఎక్కడ తొలగించామో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. సీఎం జగన్ 4 లక్షల మందికి సచివాలయ, వాలంటీర్ ఉద్యోగాలు కల్పించారని కన్నబాబు పేర్కొన్నారు.

## కొవిడ్ ఔషధం ధర 27% తగ్గించిన గ్లెన్‌మార్క్

చేస్తున్నాం' అని ఆ సంస్థ తెలిపింది.

'ఇతర దేశాల్లో విక్రయిస్తున్న ఫవిపిరవిర్‌తో పోలిస్తే భారత్‌లోనే అతి తక్కువ ధరకు ఫాబిఫ్లూను విక్రయిస్తున్నట్టు మా అంతర్గత అధ్యయనాల ద్వారా తెలిసింది. ఇప్పుడు ఇంకా ధర తగ్గడంతో కరోనా బాధితులకు విస్తృతంగా అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నాం. ఫాబిఫ్లూపై మేమిప్పుడు పోస్ట్ మార్కెటింగ్ సర్వీలియన్స్ అధ్యయనం చేపట్టబోతున్నాం. 1000 మందిపై పరిశోధన చేయనున్నాం. ఔషధం పనితీరు, సామర్థ్యాన్ని తెలుసుకోనున్నాం' అని ఆ సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు అలోక్‌మాలిక్ తెలిపారు.

## 'గిరిజనులకు మెరుగైన వైద్యమే లక్ష్యం'

పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముత్యాలరావు, ఐటీడీఏ, పీఓ సూర్యనారాయణ, వైద్య అధికారులు పాల్గొన్నారు.

**ఐదు గిరిజన గ్రామాలకు వరం:**

నూతనంగా మంజూరైన మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణానికి మంత్రి ఆళ్ల నాని స్థలం పరిశీలిచారు. మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం ఈ ప్రాంతంలో 5 గిరిజన గ్రామాలకు ఒక వరం అన్నారు. పోలవరం, బుట్టాయిగూడం, జీలుగుమిల్లి, విలీన మండలాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావడానికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు.ఈ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా రక్తహీనత మహమ్మారికి లోనవుతారని చెప్పారు. దశాబ్దాల తరబడి ఏజెన్సీలో గిరిజనులకు సరైన వైద్యం లేక అవస్థలుపడుతున్నారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజనులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు. స్త్రీల అనారోగ్యం సమస్య లు పరిస్కారానికి కొత్తగా నిర్మించనున్న మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. బుట్టాయిగూడంలో మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ రావడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు ఎంతో ప్రయోజనం అన్నారు.

# మరో ఆరు జిల్లాలకు విస్తరణ

*గురువారం నుంచి 6 జిల్లాల్లో సేవలు*

*ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలు*

*మొత్తంగా 2200 వైద్య ప్రక్రియలకు ఆరోగ్య శ్రీ*



అమరావతి: వైద్యం ఖర్చు వేయి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపును విస్తరిస్తూ సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. దీంతో గురువారం నుంచి కడప, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో వైద్యం ఖర్చు రూ.వేయి దాటితే ఆరోగ్యశ్రీ వర్తించనుంది. సోమవారం సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఆరోగ్యశ్రీ సీఈఓ డా.మల్లికార్జున్‌తో సమావేశమయ్యారు. ఆరోగ్యశ్రీ పథకం అమలవుతున్న తీరుపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా వెంటనే మరిన్ని జిల్లాలకు ఆరోగ్యశ్రీని వర్తింపు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ..**

వైద్యం ఖర్చు వేయి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీని వర్తింపు చేస్తామని జగన్ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ ఏడాది జనవరి 3న పశ్చిమగోదావరి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని చేపట్టారు. అందులో భాగంగా అప్పటివరకూ ఉన్న 1,059 వైద్య ప్రక్రియలకు, కొత్తగా మరిన్ని చేరుస్తూ మొత్తం 2,059 రోగాలకు ఆరోగ్యశ్రీని వర్తింపు చేశారు. ఆ తర్వాత అనేక అంశాలను పరిష్కరిస్తూ ఆరోగ్యశ్రీ పటిష్టంగా అమలుకు విధానాలను రూపొందించారు. ఆ తర్వాత అమలయ్యే వైద్యప్రక్రియల సంఖ్యను 2,059 నుంచి 2146కు పెంచారు. ఆరోగ్యశ్రీ కింద సంపూర్ణ క్యాన్సర్ చికిత్సలో భాగంగా మరో 54 వైద్యప్రక్రియలను కూడా అందిస్తున్నారు. మొత్తంగా 2,200 వైద్య ప్రక్రియలను ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది.

**నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నాణ్యమైన సేవలు**

గత ప్రభుత్వ హయాంలో కేవలం 1,059 వైద్య ప్రక్రియలకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తింపచేసేవారు. అదికూడా నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లింపులు చేయకపోవడంతో ఆరోగ్యశ్రీ అందని పరిస్థితి దాపురించేది. వీటిపైనా ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించడంతోపాటు, నెట్‌వర్క్ ఆస్పత్రులో నాణ్యమైన సేవలకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆరోగ్యశ్రీ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు చెల్లించి, మెరుగైన వైద్య సేవలందించేలా నిర్ణయాలు తీసుకున్నారు. 2019 జూన్ నుంచి రూ.1,815 కోట్లను, మరో రూ.315 కోట్లను ఈహెచ్‌ఎస్ కింద ఇప్పటివరకూ ఈ ప్రభుత్వం చెల్లించింది.

### పరిశుభ్రత, భౌతిక దూరంతోనే

# కరోనా వైరస్ కట్టడి సాధ్యం



గాజువాక : పరిశుభ్రతతోపాటు భౌతిక దూరం పాటిస్తే కరోనా వైరస్ కట్టడి సాధ్యమని సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అన్నారు. 72 వ వార్డు పరిధి చైతన్య నగర్ లోని గౌతమ బుద్ధ గ్రంధాలయం వీధిలో కరోనా వైరస్ రెండో కేసు నమోదు కావడం తెలిసిందే. దీంతో కరోనా వైరస్ నియంత్రణ కోసం వార్డ్ మాజీ కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ తన సొంత నిధులతో సోమవారం సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని కరోనా వైరస్ సోకిన ప్రాంతంలో పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ రోజురోజుకు విజృంభిస్తుందని, కరోనా వైరస్ పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్త వహిస్తూ, పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. అత్యవసమైతే తప్ప బయటకు పోకూడదని అన్నారు.

తప్పనిసరిగా మాస్క్ ధరించి, సానిటైజర్ ఉపయోగించి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు ఎస్.వి.సుబ్బారావు, వెంకటేశ్వరరావు, దాసరి సుధాకర్, సీ.పీ.ఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి, జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి నియోజక వర్గ పరిధిలో కోవిడ్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు

## అనువైన కేంద్రాలను పరిశీలించాలి : జిల్లా కలెక్టర్



విశాఖపట్నం : ప్రతి నియోజక వర్గ పరిధిలో కోవిడ్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు అనువైన కేంద్రాలను పరిశీలించి మంగళవారం సాయం త్రానికల్లా తెలియ జేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ మరియు వైద్య అధికారులతో కోవిడ్-19 పై తీసుకుం టున్న చర్యలలో భాగంగా సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా కోవిడ్ విస్తృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నియోజకవర్గ పరిధిలో సెంటర్ పాయింట్ గా ఉన్న ప్రాంతంలో కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం సాయం త్రం కల్లా నియోజక వర్గాలలో గుర్తించిన సెంటర్ల వివరాలను తెలియ జేయాల్సిందిగా అర్‌డీవో లను ఆదేశించారు. మైల్డ్ ,వెరీ మైల్డ్, సింప్ట మాటి క్ లక్షణాలు గల పేషంట్స్ ఎక్కువ గా పెరుగుతున్న నేపథ్యంలో డీ సెంట్ర లై జేషన్ ఆఫ్ ద ట్రీట్ మెంట్ ప్రొసీజర్ లో భాగంగా కోవిడ్ కేర్ సెంటర్ లో ఉంచి చికిత్స అందించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కోవి డ్ కేర్ సెంటర్ల పర్యవేక్షణ బాధ్యత రెవెన్యూ డివిజన్ అధికారుల దేనని అన్నారు. నియోజకవర్గ కోవిడ్ కేర్ సెంటర్ కు ప్రత్యేక స్పెషలాఫీసర్ ను నియమించడం జరుగుతుందన్నారు. ప్రతీ కోవిడ్ కేర్ సెంటర్ లో 300 పడకలకు తక్కువ కాకుండా చూడాలన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లో ట్రయాక్స్ ఫెసిలిటీస్ తో పాటు, పేషెంట్స్ కు అన్ని రకాల రక్త పరీక్షలు, ఈసీజీ ,ఎక్స్ రే, తదితర టెస్ట్ లు నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాల్సిందిగా వైద్యవిధాన పరిషత్ నెట్వర్క్ హాస్పిటల్స్ వైద్యులను ఆదేశించారు. అదే విధంగా ట్రూ నాట్ , రాపిడ్ ఎంటిజన్ కిట్స్ అందుబాటులో ఉంచి టెస్ట్ లు చేయాలన్నారు. ప్రతీ సిహెచ్‌సీ, పీహెచ్‌సీలలో టెస్టింగ్ సెంటర్లను పెట్టాలన్నారు. ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ఐసొలేషన్ బెడ్స్ ను సిద్ధం చేయాలన్నారు.కోవిడ్ కేర్ సెంటర్ వద్ద అంబులెన్స్ తప్పనిసరి అనీ, నిరంతరం మెడికల్ అధికారులు, సిబ్బంది అందుబాటు లో ఉండాలన్నారు. ఆక్సిజెన్, వెంటిలేటర్ అవసరమైన క్రిటికల్ గా ఉన్న పేషంట్స్ ను హాస్పిటల్ కి తరలించాలన్నారు.

మండల స్థాయిలో200 నుండి 300 పడకలు ఉండే క్వారంటయిన్ సెంటర్లను సిద్ధం చేయాలని వాటికి మండల తాసిల్దార్ ఇంఛార్జి గా వ్యవహరిస్థారన్నారు. పేషంట్స్ కు మెనూ ప్రకారం మంచి నాణ్యమైన భోజనం, త్రాగు నీరు, బెడ్స్, ఫ్యాన్స్, లైట్స్, శానిటేషన్, టాయిలెట్స్ తదితర కనీస సౌకర్యాల ను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జివిఎంసి కమిషనర్ జి సృజన, జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీదేవి, విశాఖపట్నం, అనకాపల్లి , నర్సీపట్నం ఆర్డీవోలు పీ కిషోర్, సీతారామారావు ,లక్ష్మి శివ జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తిరుపతి రావు, ఏఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ లక్ష్మణ్ రావు, జీవీఎంసీ సీఎంవో డాక్టర్ శాస్త్రి, వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్లు, వైద్య అధికారులు తదితరులు హాజరయ్యారు.

---

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎగ్జామిన ర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతిరావు



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమీషనర్ ప్రోగ్రాంను ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ మంగపతి రావు టోల్ ఫ్రీ నెం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించే నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమీషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోన్ కు సంబందించి 01, 2వ జోన్ కు సంబందించి 03, 3వ జోన్ కు సంబందించి 03, 4వ జోన్ కు సంబందించి 02, 5వ జోన్ కు సంబందించి 04, 6వ జోన్ కు సంబందించి 01, మొత్తము 14 ఫిర్యాదులు ఫోన్ ద్వారా స్వీకరించారు మరియు ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులతోను, జోనల్ కమీషనర్లతోను, మాట్లాడుతూ డయల్ యువర్ కమీషనర్ లో స్వీకరించిన ఫిర్యాదులతో పాటూ, స్పందన కార్యక్రమాలలో స్వీకరించిన ఫిర్యాదులు, మునిసిపల్ పరిపాలన శాఖ వెబ్ సైట్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.సి.పి. విద్యుల్లత, డి.సి.ఆర్. ఫణిరామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

---

# మద్యం దుకాణాలు మూసివేయాలని వినతి పత్రం అందజేసిన కర్రి స్వామి





సింహాచలం: 98 వ వార్డులో ఇటీవల 13 కరోనా కేసులు నమోదైన నేపథ్యంలో ప్రజలు తీవ్ర బయాందలనాలకు గురవుతున్నారు ప్రత్యేకించి మద్యం దుకాణాలు ద్వారా కేసులు నమోదు అవుతున్నట్టుగా భావించి సింహాచలం

గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ఆకాంక్షలో భాగంగా ఈ రోజు శ్రీ కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మన కరోనా వైరస్ ప్రభావంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ కారణంగా స్థానికంగా ఇబ్బంది కరంగా తయారైన ప్రభుత్వ మద్యం దుకాణాలను కొద్దీ రోజులు మూసివేయాలని సంబంధిత అధికారులకు కర్రి స్వామి కలిసి వినతపత్రం అందజేశారు

---

## మోదకొండమ్మను దర్శించకున్న


# పోల్నాటి దంపతులు



అనకాపల్లి :మండలంలో మర్టూరు గ్రామంలో మోదకొండమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకని పూజలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ పోల్నాటి అప్పారావు లక్ష్మీదంపతులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా అప్పారావు మాట్లాడుతూ అమ్మవారి గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. విద్యుత్ లో ఏర్పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకు వెల్లడంలో ఆర్‌ఈసిఎస్ ద్వారా గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించారని చెప్పారు. ఈసంధర్బంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

---

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



గాజువాక :నియెజకవర్గంలోని 75వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు దుర్గవానిపాలెం లో17 లక్షల రూపాయిలు ఎస్సీ నిధులతో కమ్యూనిటీ హాలు శంకుస్థాపన, అలాగే ఫిస్ మార్కెట్ దగ్గర నుండి పోర్టు బ్రీడ్జీ వరకు 20 లక్షల రూపాయిలతో డ్రైనేజీ పనులకు, అలాగే నీలాపు వీధులో 15 లక్షల రూపాయిలతో సి సి రోడ్లు సి సి కాలువాలు, నెల్లిముక్కు పద్మశాలీల వీధులో 20 లక్షల రూపాయిలతో కళ్యాణ మండపం నిర్మించేందుకు శంకుస్థాపన పనులను చేయుటం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మెహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంక్షేమంతో పాటు ప్రతీ నియెజకవర్గం ను కులాలకు, మతాలకు,సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సమానంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కరోణా వైరస్ తో అర్థిక ఇబ్బందులు ఉన్నా, ఎక్కడ లోటు రాకుండా సంక్షేమంతోపాటు, అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమీషనర్ శ్రీదర్, డీ ఈ,ఇ.ఇ వైకాపా నాయకులు తిప్పల దేవన్ రెడ్డి, ఎమలీజ్వాల,మార్డుపూడి పరదేశి, కొయ్య భారతీ,వెంపాడ అప్పారావు, గంట్యాడ గురుమూర్తి, గొందేశా మహేశ్వరరెడ్డి పిట్టా రెడ్డి గొందేశి శ్రీనువాస్ రెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి,వెంపాడ వెంకటస్వామి, నక్క వెంకట రమణగొంట్యాడ, గొవిందురాజు ములకలపల్లి, సింహచలం, కాకినాడ సింహచలం, ములకలపల్లి ఈశ్వరరావు, ఎల్లబిల్లి వెంకట రమణ, దర్మపురి చక్రీ, ములకలపల్లి వెంకటేస్, ఉరుకూటి సింహద్రి, కొరిబిల్లి గొవింద్, సుమన్, ప్రకాశ్ , ఆర్పీలు సీ ఓ వాలెంటర్లు తదితరలు పాల్గున్నారు.

---

# జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే కట్టుబడి ఉంది

## - జిల్లా కార్యదర్శి జోగినాయుడు



లంకెలపాలెం: జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కట్టుబడి ఉందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి జోగినాయుడు స్పష్టం చేశారు. ఆదివారం భరణికం గ్రామంలో ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంస్థ పరవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ లోకేష్ , కార్యదర్శి విశ్వనాధం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టుల వ్యక్తిగత ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, ఇళ్ల స్థలాలు, గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రెస్ క్లబ్ సమస్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమానికి ముందు కరోనా వైరస్ కారణంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఈనాడు విలేఖరి చిన్న రత్నం మృతికి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలియజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు జోగి నాయుడు, రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే హక్కులను సాధించుకోవడానికి వీలవుతుంద న్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఆమోదయోగ్యమైన స్థలాల్లో ఇళ్ల స్థలాలు పొందేలా యూనియన్ కృషి చేస్తుందన్నారు. ఏపీయూడబ్ల్యూజే కృషి వల్లనే రైల్వే, బస్సుల్లో జర్నలిస్టులు ప్రయాణించటానికి ఉచితంగా పాసులు మంజూరయ్యాయన్నారు. జర్నలిస్టుల వ్యక్తిగత భీమాతో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ , ఆరోగ్య భీమ తదితర సౌకర్యాలు కొరకు యూనియన్ కృషి చేసిందని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు రాంబాబు పేర్కొన్నారు. జిల్లాలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. పరవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పి. సన్యాసిరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు రవి, ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పి.వి.రమణ,కే. సోము నాయుడు, సిహెచ్. అనిల్ కుమార్, సిహెచ్. గోపి, కె. శివాజీ, బి. గోపీనాథ్, ఎం. అప్పలరాజు (బాబు), శ్యామ్, సభ్యులు కే. శ్రీను,కే. అప్పారావు, గండి రమేష్, యు. చందు, సత్యనారాయణ, రవి, పి. నాగరాజు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

---


# టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : వాసుపల్లి



విశాఖసిటీ : విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు,విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన విశాఖ టీడీపీ జిల్లా కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో సోమవారం 32వార్డ్ కమిటీ మీటింగ్ లో ప్రస్తుతానికి దాసరి దుర్గా రెడ్డి టీడీపీ సామాన్య కార్యకర్త గానే ఉంటారు 32వార్డ్ భాద్యతలు వార్డ్ కమిటీ కోరిక మేరకు అల్లిపిల్లి జగ్గారావు కొనసాగుతారని, కరోనా వంటి విపత్కార పరిస్థితుల్లో చాలా మంది జీవనోపాధి కోల్పోయిన సందర్భంలో నిరుపేదలు నివసించే వార్డ్ లో అందరికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయటమే కాకుండా ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన సకాలంలో ముందుండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం చేస్తూ ప్రజలకు సేవలందించిన కారణంగా మరియు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డ్ లో వచ్చిన సమస్యలు పరిష్కరించటంలో అధికారులతో మమేకమై కృషి చేస్తున్న కారణంగా రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో 32వార్డ్ టీడీపీ అభ్యర్థి గా పంపాన రాజ్యలక్ష్మినే పోటీలో ఉంటారని మరియు 32వార్డ్ కార్యవర్గమంతా పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

---

# భార్య మరణం జీర్ణించుకోలేక భర్త ఆత్మహత్య



(ఫైల్ ఫోటో)

సింహాచలం : సింహాచలంలో కొండ పైన నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో యువకుడు భార్య మరణాన్ని తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు భార్య భర్త ఇద్దరూ చనిపోవడంతో పుట్టిన మూడు రోజుల్లోనే బాబు అనాథ అయ్యాడు సింహగిరి కొండపై జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబమైన శ్రావణ్ కుమార్ అంబిక ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు అన్యోన్యంగా జీవితాన్ని గడపాలని కోటి ఆశలతో వివాహం చేసుకుని ఓ బిడ్డకు జన్మనిచ్చారు.

ఆ బిడ్డ పుట్టిన మూడు రోజులకే తల్లి చనిపోవడంతో భర్త అది జీర్ణించుకోలేక నేడు అప్పన్న తోటల్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఇప్పుడు ఆ బిడ్డ అనాథ అయ్యాడు

# విజయభాను

## సంపాదకీయం

### పరిశుభ్రతే ప్రధానం

ఇప్పుడు ఇల్లు.. వాకిలి.. పల్లె.. పట్నం అన్నీ కాంక్రీట్ మయం. అప్పట్లోవాకిట్లో కల్లాపి చల్లి, ఇడుపులకు అలుకు పూసేవాళ్లం. ఇంట్లోకి ఏ పురుగూ పుట్రా రాకపోయేది. కడపకు పసుపు పూసేవాళ్లం. వైరస్‌లు.. బ్యాక్టీరియాలు దాన్నిదాటుకొని ఇంట్లోకి రాకపోయేవి. లోపలికి వస్తే కచ్చితంగా కాళ్లు, చేతులు కడుక్కునేవాళ్లం. దుమ్ము, ధూళి ఉంటే శుభ్రమయ్యేవి. కరోనా కాదు కదా దానికంటే శక్తిమంతమైన వైరస్‌లు వచ్చినా ఏం చేయలేని జీవనశైలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనాపై పూర్తిగా ద ృష్టి సారించాయి. ఐసోలేషన్ సెంటర్స్ ఏర్పాటునుంచి మొదలుకుంటే విమానాలు రద్దు చేయడం వరకు అన్నీపకడ్బందీగా నిర్వహిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యేక బులెటిన్స్ విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించి, ముందస్తు జాగ్రత్త చర్యలుగా విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాలకు సెలవులు ప్రకటించింది. తగు జాగ్రత్తలు సూచించింది. మనం జాగ్రత్తగా ఉండటం ఎంత ముఖ్యమో అపోహలకు, వదంతులకు, అనుమానాలకు దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని ప్రతిరోజూ సూచిస్తున్నది. కాబట్టి ప్రజలు అర్థం చేసుకోవాలి. కరోనా.. మహమ్మారే కావచ్చు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసేంత ప్రమాదకరమైందే అయుండొచ్చు. కానీ లోకాన్ని ముంచేంత శక్తి దానికున్నదా? బయట కరోనా గురించి చాలా చర్చ జరుగుతున్నది. జనాలు ఆందోళన చెందుతున్నారు. అదిగో కరోనా వచ్చె.. వచ్చె అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుందాం. ఈ వైరస్‌లు.. బ్యాక్టీరియాలు మన నియంత్రణలో లేనివా? వైరస్ అనగానే మన గుండెలెందుకు గుభేల్‌మంటున్నాయి? ఎందుకంటే.. మనం మారిపోయాం. నిరోధక శక్తి నుంచి ఆరో గ్య విరోధక శక్తి వైపు మారిపోయాం. భయానికి దగ్గరగా.. భద్రతకు దూరంగా వెళ్లిపోతున్నాం. ఈ భయం మనం ఏర్పరుచుకున్నదే. ఈ అలజడి మనం ఆపాదించుకున్నదే. కరోనా గురించి మనసులో రేగే ఒక చిచ్చు.. కలకలం మన ఆలోచనలను అల్లకల్లోలం చేస్తూ ఒక కొత్త ఫోబియాకు అవకాశం కల్పిస్తున్నది. కరోనా చైనా నుంచి వ్యాప్తి చెందింది.. నిజమే. జరుగాల్సిన నష్టమైతే జరుగుతూనే ఉన్నది. మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఎక్కడినుంచి వచ్చిందో అక్కడికి తరిమేయలేమా? కట్టడి చేయలేమా? ముట్టడించిందని మూలుగుతూ కూర్చుందామా? మనపై దాడి చేస్తున్న కరోనా ఒక వైరస్ మాత్రమే. మన కంట్రోల్‌లో మనం ఉండి దానినుంచి తప్పించుకుంటే సేఫ్‌లో ఉంటాం. తలవంచితే చేదు జ్ఞాపకంగా మారిపోతాం. ఇంత జరుగుతున్న కరోనా కలకలం గురించి ఇటలీ ఏం చెప్పింది? మం చి గుణపాఠమే చెప్పింది. 'మేం తప్పు చేశాం.. మీరు చేయకండి' అని మంచి సందేశమిచ్చింది. 'వైరస్ వ్యాపిస్తుంది.. బయటకు వెళ్లొద్దు' అని ఇటలీ ప్రభుత్వం ఎంతగా మొత్తుకున్నా జనాలు పట్టించుకున్న పాపాన పోలేదు. ముందస్తు చర్యగా సెలవులు ప్రకటిస్తే.. విహారయాత్రలు, విం దులకు వెళ్లారు. ఇంట్లో నుంచి బయటకు రావొద్దని చెప్తే వినకుండా గుం పులు గుంపులుగా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ సూచనను తేలికగా తీసుకున్నారు. ఒకరకంగా చాలా తప్పు చేశారు. ఇటలీ కరోనా మరణాల సంఖ్య ఎంత? 2,978 మంది. 35,713 మందికి కరోనా పాజిటివ్ ఉన్నది. ఇంకా ఎలా ఉండబోతుందో? దేశ పౌరులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి తేలికగా తీసుకున్నారు. ఏమైంది? ఇవాళ ఇటలీ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఆ దేశం కరోనాను కట్టడి చేయలేదా? మందుల్లేకనా? డాక్టర్లు లేకనా? ఎందుకు పరిస్థితి ఇంతగా దిగజారింది? అంటే ఒక్కటే కారణం.. పౌరులకు స్వీయనియంత్రణ లేకపోవడమే. కేసుల సంఖ్య పెరుగడంతో వారికి ఎక్కడ ఐసోలేషన్ చేయాలో.. ఎక్కడ చికిత్స అందించాలో తెలియక అతలాకుతలమైన పరిస్థితి. ఇప్పుడు బాధపడుతున్నారు. 'మేం చేసిన తప్పు మీరు చేయకండి.. ప్రభుత్వం చెప్పిన సూచనలను పాటించండి' అంటూ మనకు సూచిస్తున్నారు. ఇటలీ అనుభవాల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఇటలీ మాదిరిగా మన దగ్గరా పరిస్థితులు చేయి దాటిపోకుండా చూసుకోవాల్సింది మనమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనాపై పూర్తిగా ద ృష్టి సారించాయి. ఐసోలేషన్ సెంటర్స్ ఏర్పాటునుంచి మొదలుకుంటే విమానాలు రద్దు చేయడం వరకు అన్నీ పకడ్బందీగా నిర్వహిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యేక బులెటిన్స్ విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించి, ముందస్తు జాగ్రత్త చర్యలుగా విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాలకు సెలవులు ప్రకటించింది. తగు జాగ్రత్తలు సూచించింది. మనం జాగ్రత్తగా ఉండటం ఎంత ముఖ్యమో అపోహలకు, వదంతులకు, అనుమానాలకు దూరంగా ఉం డటం కూడా అంతే ముఖ్యమని ప్రతిరోజూ సూచిస్తున్నది. కాబట్టి ప్రజలు అర్థం చేసుకోవాలి.

## సచివాలయం కూల్చివేతపై స్టే పొడిగింపు



హైదరాబాద్: తెలంగాణ సచివాలయం కూల్చివేతపై ఈ నెల 15 వరకు స్టే పొడిగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కూల్చివేత పనులు నిలిపివేయాలని కోరుతూ పి.ఎల్.విశ్వేశ్వరరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై గతంలో విచారణ ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఇవాల్టి వరకు పనులు నిలిపివేయాలని ఆదేశించింది. తిరిగి దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం స్టే పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయం కూల్చివేతపై జూన్ 30న ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ హైకోర్టుకు వివరించారు. మంత్రివర్గ ప్రతిని సమర్పించకుంటే ఎలా విచారణ చేపట్టాలని హైకోర్టు ప్రశ్నించింది. మంత్రివర్గ నిర్ణయంపై కనీసం ప్రెస్‌నోట్ కూడా ఇవ్వలేదని వ్యాఖ్యానించింది. మంత్రివర్గ నిర్ణయ ప్రతిని సాయంత్రంలోపు సమర్పిస్తామని కోర్టు ఏజీ తెలిపారు.

మంత్రివర్గ నిర్ణయాన్ని షీల్డు కవర్‌లో సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వకౌంటర్‌పై అభ్యంతరాలుంటే రేపటిలోగా సమర్పించాలని పిటిషనర్లను కోరింది. తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.

## భవిష్యత్‌లో మరింత జాగ్రత్త: స్వర్ణలత



సికింద్రాబాద్: ఎవరు చేసుకున్నది వారు అనుభవించక తప్పదని జోగిని స్వర్ణలత అన్నారు. కరోనా నేపథ్యంలో భవిష్యత్‌లో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల్లో భాగంగా రంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారు స్వర్ణలతను ఆవహించి భవిష్యవాణి వినిపించారు. కరోనాపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తన ప్రజలందరినీ కాపాడుకుంటానని చెప్పారు. మరిన్ని గడ్డు రోజులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. "ప్రజలందరినీ సుఖసంతోషాలతో చూస్తానని మాటిస్తున్నాను. గంగాదేవికి జలాలతో అభిషేకం, బోనం చేయండి. అమ్మవారు కరుణించి ప్రజల కోరికలు తీరుస్తుంది. ఐదువారాలపాటు పప్పు, బెల్లంతో శాఖలు సమర్పించండి. మారు బోనం తప్పకుండా సమర్పించండి..ఎలాంటి ఆపద రానివ్వను" అని భవిష్యవాణి వినిపించారు.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు లాభాల్లో ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ 99 పాయింట్లు లాభపడి 36,693 వద్ద నిఫ్టీ 34 పాయింట్లు లాభపడి 10,802 వద్ద స్థిరపడ్డాయి.

రెయిన్ ఇండస్ట్రీస్, థైరోకేర్, బీఏఎస్ఎఫ్, బజాజ్ కన్జ్యూమర్, హథ్‌వేకేబుల్ లాభాల్లో.. యస్‌బ్యాంక్, శంకర బిల్డింగ్స్, జైన్ ఇరిగేషన్, రిలయన్స్ ఇన్‌ఫ్రా, ఐడీబీఐ బ్యాంక్ వంటివి భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా రిలయన్స్ షేర్లను భారీగా కొనుగోలు చేయడం, ఐటీ, లోహరంగాల షేర్లు లాభాల్లో ఉండటం సూచీలకు కలిసొచ్చింది.

నేటి ట్రేడింగ్‌లో రిలయన్స్ సుమారు 3శాతం విలువ పెరిగింది. ఇక టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభపడటంతో సూచీలు ముందుకెళ్లాయి. ఆసియ మార్కెట్లలో జపాన్ సూచీలు, చైనా, ద.కొరియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి.

## దాదా ట్రీట్‌మెంట్ చూశాక మళ్లీ కవ్వించలేదు



ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియాను 2000ల్లో ఉన్నత శిఖరాల్లో నిలిపేందుకు సౌరవ్ గంగూలీ ఎంతో శ్రమించాడని దక్షిణాఫ్రికా మాజీ సారథి గ్రేమ్‌స్మిత్ అన్నాడు. ఎవ్వరైనా సరే అనవసరంగా రెచ్చగొడితే బదులిచ్చే తీరు అద్భుతమని ప్రశంసించాడు. 'దాదాను కవ్విస్తే కచ్చితంగా బదులొస్తుందని మనందరికీ తెలిసిందే' అని స్మిత్ అన్నాడు. 'ప్రస్తుతం నేను ఎక్కువ సమయం దాదాతో గడుపుతున్నా. ప్రత్యేకించి పరిపాలనకు సంబంధించి చాలా ఎక్కువగా చర్చిస్తున్నాను. అతనెప్పుడూ ప్రశాంతంగా మాట్లాడాలని అనిపించే విధంగా ఉంటాడు. మంచి సభాషణలను ఇష్టపడతాడు' అని పేర్కొన్నాడు. నాట్‌వెస్ట్ సిరీస్ సందర్భంగా 2002లో లార్డ్స్ బాల్కనీలో దాదా సంబరాలను స్మిత్ గుర్తుచేసుకున్నాడు. 'నాకు తెలిసి అందరికీ ఆ సంబరాలు గుర్తుంటాయి. దాదాను అలా చూడటం చాలా బాగుంటుంది. కొద్దిగా నవ్వు తెప్పించినా ఆ వేడుకల్లో అతడికున్న అభిరుచి కనిపించింది' అని అన్నాడు. 'ఇంగ్లాండ్‌లో నాట్‌వెస్ట్ ట్రోఫీ అందుకోవడం, భారత్‌కు గెలుపు ఎంత అవసరమో ఆ సంబరాలు చూపించాయి. విదేశాల్లో గెలిస్తే భారత క్రికెట్ ముందుకు పోతుంది. ఇప్పుడు మేం చర్చిస్తున్న దానికి ఆ వీడియో సరైన ప్రతీక. అయినప్పటికీ కొన్నిసార్లు ఆ వీడియో చూస్తుంటే నవ్వొస్తుంది' అని స్మిత్ అన్నాడు. మైదానంలో తామిద్దరం కవ్వించుకున్న సందర్భాలు ఉన్నాయని స్మిత్ తెలిపాడు. టాస్ విషయంలో స్టీవ్‌వాకు దాదా ఇచ్చిన ట్రీట్‌మెంట్ చూశాక మళ్లీ ఎప్పుడూ కవ్వించలేదని పేర్కొన్నాడు. యువ కెప్టెన్ కావడంతో కాస్త దుందుడుగా ఉండేవాడినని అయితే గంగూలీ దీటుగా బదులిచ్చేందుకు ఎప్పుడూ వెనుకాడలేదని గుర్తుచేసుకున్నాడు.

## దినదిన అభివృద్ధి పదంలో కరెడ్ల అప్పలరాజు

విశాఖపట్నం : శ్రీ విశాఖ కళాసాగర్ ఫిలిం యాక్టింగ్ కల్చర్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర వ్వహించినట్లు కరెడ్ల అప్పలరాజు ఒక సమావేశంలో తెలియజేశారు ఈఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో నగరంలో స్థానిక ప్రజలకు కోవిడ్- 19 కరోనా కి ప్రభావితం అయిన వారికి జ్వరాలతో బాధపడుతున్న వారికి కేజీహెచ్ హాస్పిటల్ తీసుకువెళ్లి వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ సూపర్టెంట్ అర్జున్ గారు అసిస్టెంట్ ప్రసాద్ , సహకారాలు అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సురేష్ బాబు కళాకారులకు పేద ప్రజలకు తగు సహకారం అందించినట్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా జై శ్రీ విశాఖ కళాసాగర్ ఫిలిం యాక్టింగ్ కల్చర్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కరెడ్ల అప్పలరాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లాక్ డౌన్ ప్రారంభమైన దగ్గర నుంచి ప్రజలకు జిఎంసి కార్మికు లకు,నుంచి ప్రజలకు జిఎంసి కార్మికులకు, వాలంటీర్లకు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారికి, నిత్యావసర సరుకులు, బిర్యానీ ప్యాకెట్ లు, వాటర్ ప్యాకెట్ లు, మాస్కులు, శానిటైజర్ ఇలా పలు రకముల కార్య క్రమాలు చేస్తూ దినదినా భివృద్ధి లో కొనసాగుతున్నట్లు ప్రజల ఆదరాభిమానాలు పొందినట్లుగా పని చేశానని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, అమ్మాజీ, కవిత, రేవతి ,కమల, దేవి, బిందు, మల్లికా, డైరెక్టర్ సుబ్బు, డి.అచ్చెన్నాయుడు, శేఖర్,రమణ, డాక్టర్ సురేష్ బాబు థియేటర్స్ ఆర్ట్స్ శశిభూషణ్ ,మూర్తి, శంకర్, కె.నూకరాజు, వెంకటేష్,ప్రసాద్ వేణు, బాపిరాజు, శివ, రాజ్ కుమార్, ఫోటోగ్రాఫర్ రమేష్, పోలారావు, వెంకటేష్, సన్ మూర్తి, భాస్కర్ రావు సాయి, గుర్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం :ఆషాడం; తిథి: నవమి సా.6.33; అశ్విని ప.1.20; ఉ.వ.8.54ల 10.40; రా.వ.11.54ల 1.40.

మంగళవారం 14-07-2020

**మేషం** : విదేశీ వస్తువులు సేకరిస్తారు. నిరు ద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరపు బంధువులు కలుసుకుంటారు. విందు, వినోద కార్యకలాపాలలో పాల్గొంటారు. అసాధ్యమనుకున్న పనులు సునాయసంగా పూర్తిచేస్తారు.

**వృషభం** : ఉన్న విద్యా విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. కళలు, రాజకీయ , న్యాయ రంగాల, వారికి శుభప్రదం. రవాణా, ఎగుమతులు, దిగుమతులు, విదేశీ వ్యవహరాల రంగాల వారికి ప్రోత్సాహకరం.వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి.

**మిధునం** : సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారికి ప్రోత్సామకరంగా ఉంటుంది. పై అధికారుల ప్రోత్సాహంతో లక్ష్య సాధనకు ప్రయత్నిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. ఆర్థిక లాభం.

**కర్కాటకం** : రుణయత్నాలు మాత్రమే ముందుకు సాగుతాయి. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు.ఆర్థిక సంస్థలలో పనులు పూర్తి అగును. పెండింగ్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. చిన్న తరహా పరిశ్రమల్లో పనిచేసిన వారికి అధికారుల మన్నలనలు పొందుతారు. ప్రచార కార్యక్రమాలు కొనసాగుతాయి. కళారంగం వారికి లాభం.

**సింహం** : స్నేహ బంధాలుల మెరుగుపడతాయి. పట్టుదలతో శ్రమించి లక్ష్యాలు సాధిస్తారు. స్నేహితుల అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకుంటారు. వాటి వలన సత్ఫలితాలు లభిస్తాయి. వ్యాపారస్థులకు లాభం. ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది.

**కన్య** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసాన్ని కలిగిస్తుంది. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఎవరికైనా ధన సహాయం చేసినా తిరిగిరాజాలదు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి గుర్తింపు లభిస్తుంది. చిన్నారుల, ఖరీదైన వస్తువుల కొనుగోలు విషయంలో ఖర్చులు అంచనాలను మించుతాయి. ఉమ్మడిగా చేసిన వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి.

**తుల** : ప్రయాణాలు అనుకూలంఅ సాగును. విలువైన వస్తువులు కొంటారు. ఆరోగ్యం జాగ్రత్త. ఖర్చులు అధికంగా ఉంటాయి. దూర ప్రయానాలు కలిసివస్తాయి. పాత బాకీలు వసూలు అగును. ముఖ్య సమాచారం అందుతుంది. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు.

**వృశ్చికం** : ఆర్థిక కుటుంబ విషయాలపట్ల దృష్టి సాగిస్తారు. బ్యాంకింగ్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. ఉద్యోగస్తులు అధికారులతో మాటపడకుండా తగిన జాగ్రత్త వహించండి. కొబ్బరి, పండ్లు, పూలు, పానియ వ్యాపారులకు కలిసివస్తుంది.


**ధనుస్సు** : తొందరపాటుతనం వల్ల కుటుంబీకులు, అవతలి వారితో మాటపడవలసి వస్తుంది. స్త్రీలు వీలైనంత వరకు మితంగా సంభాషించడం మేలు. ఖర్చులు అధికమవుతాయి. హోటల్, తినుబండారాలు, బేకరీ పనివారులకు లాభదాయకంగా ఉంటుంది. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**మకరం** : సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారుకు మిశ్రమ ఫలితం. స్త్రీలకు కాళ్ళు, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొంటారు. వైద్య, ఇంజనీరింగ్ రంగంలోని వారికి ఏకాగ్రత ఎంతో ముఖ్యం, పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. **కుంభం** : ఆరోగ్య విషయంలో జాగ్రత్త, ఔషధ సేవ చేస్తారు. కీళ్ల నొప్పులు ఉదర సంబంధిత వ్యాదులు మిమ్మల్ని కలవరపెడతాయి. ఖర్చులు అధికకం. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు సన్నిహితుల వలనలాభం.

**మీనం** : గంతలో మీరు చేసిన కృషి ఫలిస్తుంది. రచనరంగంలో ఉన్నవారికి మంచి ప్రోత్సాహకరంగా ఉంటుంది. జాయింట్‌గా వ్యాపార సంస్థలు నడుపు వారికి లాభదాయకంగా ఉంటుంది. కాంట్రాక్టర్లకు నూతన అగ్రిమెంట్లు కలిసి వస్తాయి ఆర్థికంగా లాభం, ఆరోగ్యం జాగ్రత్త. మీ ఉన్నతిని చాటుకోవడం కోసం ధనం బాగా ఖర్చు చేస్తారు.

## సన్మార్గమే నిర్దేశం కావాలి

## సంకీర్తన




**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేత్రాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.



# 7లక్షల నిధులతో రైవాడ కాలువపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : మండల కేంద్రంలో జోడుగుళ్ళు ప్రాంతంలో ఉన్న రైవాడ కాలువపై వంతెన నిర్మాణానికి 7 లక్షల నిధులతో సోమవారం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడుతూ గతంలో కాలువపై వంతెన నిర్మాణం చిన్నదిగా చేయడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. అనేకమంది పోయారన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా పట్టించుకోలేదని అన్నారు. నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడే ఈ బ్రిడ్జి గురించి ఈ ప్రాంత ప్రజలకు మాట ఇచ్చానని మా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మాట నిలబెట్టుకున్నానని ఆయన అన్నారు. ఈ మార్గం నుండి ఎయిర్‌పోర్టుకు, వైజాగ్, గాజువాక వెళ్లవచ్చున్నారు. ఈ వంతెన నిర్మాణం వలన ప్రమాదాలను నివారించవచ్చున్నారు. మా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, సబ్బవరపు ముత్యాలునాయుడు, ఎస్.నారాయణమూర్తి, గొర్లె ఉమామహేశ్వరరావు, మండల సముద్రం, గొర్లె అచ్చింనాయుడు, గవర శ్రీను, పల్ల కృష్ణ, బంతికోల పద్మావతి, సబ్బవరపు సత్యన్నారాయణ(బుజ్జి) సబ్బవరపు నాగభూషణం, జివియంసి ఈఈ రామునాయక్, డిఈ కె.మహేష్, ఏఈ పి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజగృహం పై దాడి చేసిన నిందితులపై దేశ ద్రోహం కేసు పెట్టాలి

## : నిరసన యాత్రలో రాష్ట్ర కాంగ్రెస్ డిమాండ్




విశాఖపట్నం : ఈనెల 7 ముంబైలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజగృహంపై మత తత్వ శక్తులు విద్రోహ శక్తులు... దాడి చేయడం అత్యంత పాశవిక పిరికిపంద చర్య అని ..రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జి.ఎ.నారా యణరావు ఖండించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు సాకే శైలజానాథ్ ఆదేశాల ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో, బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన దగ్గర్నుంచి దళితుల పట్ల దళిత నాయకుల పట్ల పాశవిక దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా ఈ దేశానికి దశ దిశ నిర్దేశించిన టువంటి భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ చెందినటువంటి రాజగృహంపై దాడి చేయడం దేశ యావత్తు ఖండించి వలసిన చర్యని ఇందులో ఉన్న వాళ్లందరినీ దేశ ద్రోహ చట్టం కింద అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూకాంగ్రెస్ పార్టీ నిరసన యాత్ర కార్యక్రమం చేయడం జరిగింది. సోమవారం జగదాంబ పార్టీ నిరసన యాత్ర కార్యక్రమం చేయడం జరిగింది. సోమవారం జగదాంబ దగ్గర నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ నిరసన యాత్ర కార్యక్రమం చేయడం జరిగింది .విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోవిద్ 19 గుత్తుల శ్రీనివాసరావు ...ఘంటా శ్యాంసుందర్. ఎం.లేపాక్షి, విజయ భాస్కర్ మొదలైన నాయకులు పాల్గొన్నారు.

# 66వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి


వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గాజువాక : జీవీఎంసీ 66వ వార్డులో సీసీ రోడ్లు,డ్రైనేజి కాల్వల నిర్మాణాలను చేపట్టాలని, పందుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ గాజువాక జోన్5 జోనల్ కమిషనర్ శ్రీధర్ కు వినతి పత్రాన్ని మహ్మద్ ఇమ్రాన్ అందజేసారు. సోమవారం గాజువాక జోనల్ కార్యాలయంలో జెడ్సి శ్రీధర్ ని కలిసి వార్డ్ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ వార్డులోని ప్రజలు డ్రైనేజి కాల్వల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ముఖ్యంగా ఇందిరా కాలనీ,బీసీ రోడ్, సీతారాం నగర్, అజీమాబాద్, నవాబ్ నగర్, శివాజీ నగర్, కైలాష్ నగర్లలో పందుల వల్ల ప్రజలు తీవ్ర భయాం దోళనకు గురవు తున్నారని ఇటీవల పందులు జనసంచారం, మనుషుల మీద కూడా దాడి చేయడం వల్ల ప్రజలు మరింత భయభ్రాంతులకు లోనవుతున్నారని అన్నారు. స్థానిక ప్రజలు సమస్యలను తన దృష్టికి తేవ డం వలన, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెడ్ సి కి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జెడ్ సి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.డి గౌస్, మోతి,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు షఫీ,షహీద్,సమీర్ పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలి



పరవాడ : కోవిడ్-19తో ఆర్థికంగా ఇబ్బందికి గురి అవుతున్న చిరువ్యాపారస్థులను బ్యాంకులు ఋణాలు ఇచ్చి ఆదుకోవాలి అని గాజువాక నియోజకవర్గ ఇంఛార్జి,జిల్లా వైస్సార్సీపీ ప్రధానకార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డిఅన్నారు.సోమవారము అయన అగనంపూడి సెంటర్లో మిశ్రా పాన్‌షాప్ ని దేవన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం అగనంపూడి సెంటర్లలో ఉన్న చిరు వ్యాపారస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి అగనంపూడి సెంటర్లో రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు జీవనం కొనసాగిస్తున్నారని, జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అయినప్పుడు అప్పులు చేసుకొని షాపులు కట్టుకున్నారు అన్నారు,కోవిడ్-19 వలన లాక్ డౌన్ లో షాపులు లేకపోవడం వలన ఇటీవల షాపులు తెరవడంతో పెట్టుబడులు పెట్టడానికి సొమ్ములు లేక చాలా ఇబ్బందికి గురి అవు తున్న చిరు వ్యాపారస్తులుకు బ్యాంకులు ఋణాలు మంజూరు చేయాలని కోరారు. ఎడిసి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి పంచాయతీ శిథిలా వస్థకు ఉన్నందునే రోడ్డు ప్రక్క ప్రాంతంలో జీవీఎంసీ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి చిరు వ్యాపారస్తులకు ఇవ్వాలని కోరారు. స్థానిక చిరు వ్యాపారస్తుల సంఘ నాయకులు యుద్ధం విజయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు జీవీఎంసీ 79 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి గుర్రం శ్రీను, కొయ్య వెంకటకృష్ణారెడ్డి, వైసిపి నాయకులు జె.స్వామి నాయుడు, ఇల్లపు జువ్వలు, విందుల శ్రీనువాసరావు,మిశ్రా,శంకర్రావు,వైస్సార్సీపి మహిళా నాయకురాలు కర్రీ రమణమ్మ, టీడీపీ నాయ కులు సింగిడి సింహాచలం,చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# నాన్‌షెడ్యూల్ ఏరియా గిరిజనులకు న్యాయం చేయాలి

**- ఏజెన్సీ గిరిజనుల మాదిరిగానే వీరికి పట్టాలు ఇవ్వాలి - ప్రభుత్వానికి వ్య కా సంఘం విజ్ఞప్తి**



దేవరాపల్లి : నాన్ షెడ్యూల్ ఏరియా మండలాల్లో ఫారెస్ట్ భూములు సాగుచేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేశారు. దేవరాపల్లిలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆగస్టు తొమ్మిదో తేదీన ఆదివాసుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ 11 మండలాల్లో 21.144 ఎకరాల్లో 13.172 మంది ఆదివాసులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం ఫారెస్ట్ భూములు సాగు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అయితే వీరితోపాటు నాన్ షెడ్యూల్ ఏరియా మండలాలు అయిన దేవరాపల్లి, చీడికాడ, వి. మాడుగుల, రావికమతం, రోలుగుంట, గోలుగోండ, నాతవరం, కోటవురట్ల మండలాల్లో వేలాది ఎకరాల్లో అటవీ ఫారెస్ట్ భూములు సాగు చేస్తున్నట్లు 112 గ్రామాలకు చెందిన గిరిజనులు రెవెన్యూ అధికారులుకు వ్యక్తి గత ధరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. వీటిని అయా మండలాలుకు చెందిన తహశీల్దార్లు సాగు దార్లను గుర్తించడం జరిగిందని, గతం లాగే పారెస్టు భూములు పట్టాలు పంపిణీ షెడ్యూల్డ్ ఏరియా కు పరిమితం చేస్తే, నాన్ షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనులు నష్ట పోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే నాన్ షెడ్యూల్డ్ ఏరియా లోని గిరిజనులును షెడ్యూల్డ్ ఏరియా లోని చేర్చకపోవటం వలన 1/70 లాంటి భూ బదాలయింపు చట్టం వర్తించక పోవడం వలన గిరిజనులు భూములు అన్యా క్రాంతం అవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం నాన్ షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనులు అందరూ పారెస్టు భూములు పై ఆధారపడి నివశిస్తున్నారని ఈ సారి అయిన నాన్ షెడ్యూల్డ్ ఏరియా లోని గిరిజనులు సాగులో ఉన్న పారెస్టు భూములు పరిగణనంలోకి తీసుకొని ఆగస్టు 9 జరిగే పట్టాలు పంపిణీలో వీరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

# సత్యదేవుడ్ని దర్శించిన మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు మర్యాద పూర్వకముగా ఆలయ ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు. దర్శనము అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్లు పెండ్యాల. భాస్కరరావు, గొల్లు.సత్యనారాయణ,ఆరై భాస్కర ప్రసాద్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయా కుటుంబానికి ఆర్థిక సాయం



కాకినాడ రూరల్ : సర్పవరం గ్రామంలో 192వ అంగన్‌వాడీ సెంటర్‌లో ఆయాగా పనిచేస్తూ దీర్ఘకాలిక వ్యాధితో ఇటీవల మృతి చెందిన చోడిశెట్టి మంగతాయారు కుటుంబ సభ్యులకు పుల్ల చంద్రరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పుల్ల ప్రభాకరరావు చేతుల మీదుగా రూ.5వేల నగదు,50కేజీల బియ్యంను అందించారు.ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు చందు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తమ ట్రస్టు ముందుంటుం దన్నారు. ముఖ్యంగా కరోనా విజృంబిస్తున్న నేపధ్యంలో ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్న మార్గ దర్శకాలు పాటించాలాన్నారు. అలాగే మనకు రక్షణగా ఉన్న పోలీసు అధికారులు, వైద్యులకు, పారిశుద్ధ్య సిబ్బందిని గౌవవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శీలం నాగేశ్వరరావు, నాగేశ్వరావు, పిల్లి బాలరాజు, పుల్ల నారాయణరావు, జోకా సత్తిబాబు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కరోనా బీమా కల్పించాలి

**- తక్షణమే కమిషన్ జమ చేయాలి**
**- తహసీల్దార్ కు మండల రేషన్ డీలర్లు వినతి**



దేవరాపల్లి : కరోనా వైరస్ విపత్తు సమయంలో నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్న తమకు కరోనా భీమా సౌకర్యం కల్పించాలని, తక్షణమే కమీషన్ ను తమ వ్యక్తి గత ఖాతాలో జమ చేయాలని మండల రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ జె. రమేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 29 నుండి రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలకు రెండు సార్లు చొప్పున ఇప్పటి వరకు 7 సార్లు ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ క్రమంలో రేషన్ డీలర్లు కరోనా బారిన పడే అవకాశం ఉందని కావున ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్లకు కూడా కరోనా బీమా కల్పించాలన్నారు.మొదటి, రెండవ విడత పంపిణీ చేసిన కందిపప్పు, సెనగలు కమీషన్ మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల కమిషన్ వెంటనే వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, అలాగే ప్రతి డీలర్ కు 10 లక్షల బీమా, నామిని కి 5 లక్షల బీమా కల్పించాలని,ప్రతి డీలర్ కు హెల్పర్ కు నాణ్యమైన ప్రమాణాలు ఉన్న ఎన్-95 మాస్కులు, లతోపాటు శానిటైజర్ పంపిణీ చేయాలని,కార్డుదారులు వేలిముద్ర కు బదులు విఆర్వో లేదా సచివాలయం అడ్మిన్ వేలిముద్రలతో రేషన్ పంపిణీ జరిగేటట్టు గా పంపిణీ విధానాన్ని తాత్కాలికంగా మార్చాలని ఈ అంశాలతో కూడిన వినతి పత్రం ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెత్సా రమేష్, గాలి సత్య నారాయణ, వెత్సా రాజేష్,పసుమర్తి విశ్వేశ్వరరావు,ఎం. శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేలిముద్రల నుండి సడలింపు ఇవ్వాలని డీలర్లు విజ్ఞప్తి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : కరోనా వ్యాప్తి తీవ్రతరం అయిన నేపధ్యంలో ఉచిత సరుకులు పంపిణీలో లబ్ధిదారుల వేలి ముద్రల సేకరణ నుండి సడలింపు ఇవ్వాలని గొలుగొండ మండలం డీలర్లు సోమవారం గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వర రావుకు వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ కరోనా వ్యాప్తి అధికంగా ఉండడంతో కార్డు కార్డుదారులు నుండి వేలి ముద్రలు సేకరించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రభుత్వం పరిశీలించి సడలింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు స్వామి నాయుడు, డీలర్లు పాల్గొన్నారు.

# పంటల సాగులో మెళకువలపై అవగాహన



కొయ్యూరు : కొయ్యూరు మండలంలోని దొడ్డవరం గ్రామంలోని రైతులతో హార్టికల్చరల్ అసిస్టెంట్ సత్యవతి ఆధ్వర్యంలో సోమవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్లో వరి పంట సాగు చేసే రైతులకు పంట సాగులో మెళకువల గురించి వివరించారు. నార్మల్ వేసే ముందు విత్తనాలు శుద్ధి చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. వాలంటీర్లు శ్రీను, రాజేశ్వరి పాల్గొన్నారు.

గుగుడు జంక్షన్ నుండి గంధవరకు

## తారురోడ్డు కల్పించాలి

అరకులోయ : మండలంలోని బస్తి పంచాయితీ కుంటి రంగని గుగుడు జంక్షన్ మొదలుకొని గంధవరకు ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు స్వగ్రామానికి వెళ్లాలి అంటే 6 గ్రామాల ప్రజలు నరక యాతన పడుతున్నామని సోమవారం విలేకరులకు తెలిపారు వర్షకాలంలో రాకపోకలక వాహనచోదకులు అలాగే పాదచారులు అడుగులు వేయాలంటే నే నరకం అనుభవిస్తున్నమన్నారు వర్షా కాలంలో అనారోగ్యంగా ఉన్న వాళ్ళు అలాగే ఆత్యఅవసరానికి బయటకు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మండల కేంద్రానికి ఆఫీస్ పనుల నిమిత్తం వెళ్లాలన్నా అన్నా అవస్థలు పడుతున్నామని ఆయా గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తారు. గుడ్డు నుండి గంధ వరకు తారు రోడ్లు కల్పించాలని ప్రజలు విన్నవిస్తారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని బస్ కి పంచాయితీ పరిధిలోకి వచ్చే ఆరు గ్రాముల ప్రజలు కోరుతున్నారు.

## మద్యం అమ్మకాలుపై స్టేషన్ బెయిల్ రద్దు

**- నాటుసారా తయారు, విక్రయాలుపై జైలు తప్పదు**

**- ఎక్సైజ్ ఎస్ఐ రాజారావు వెల్లడి**



పరవాడ : ప్రభుత్వము తాజాగా అమల్లోకి తెచ్చిన చట్టం ప్రకారము ఇకపై బెల్ట్ దుకాణంలో మద్యం అమ్మకాలు జరిపితే స్టేషన్ బెయిల్ రద్దు చేయడం జరిగితుందనీ ఎక్సైజ్ ఎస్ఐ రాజారావు తెలిపారు. సోమవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపినా, నాటుసారా తయారు చేసినా, విక్రయాలు చేసినా నేరుగా రిమాండ్ కు తరిలిస్తామని తెలిపారు. ఇదే అదునుగా ఎక్కువసార్లు మద్యం కేసుల్లో చిక్కితే జైలుతప్పదని హెచ్చరించారు. మద్య నిషేధం అమల్లోబాగంగా ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తున్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. మద్యాన్ని డోర్ డెలివర్ చేస్తూ రిటైల్ గా అమ్మకాలు జరిపితున్నారని సమాచారము అందిందనీ అటువంటి వారిపై నిఘా ఉంచామనీ తెలిపారు. చట్టాలుపై అవగాహన లేక కొంతమంది అమాయకులు కేసుల్లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉందన్నారు. ఇటీవలే దేశపాత్రుని పాలెంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరిపుతూ పట్టుబడిన ఇద్దరినీ రిమాండ్ కు తరిలించామనీ ఎక్సైజ్ ఎస్ఐ రాజారావు తెలిపారు.

### నాడు నేడు పనుల్లో

## వర్క్ ఇన్‌స్పెక్టర్ హవా

**తాను చెప్పిన చోటే సామాగ్రి కొనాలంటూ ఉపాధ్యాయులకు హుకుం..**

**బయటకు చెప్పలేక ఉపాధ్యాయులు ఇబ్బంది..**

అనంతగిరి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు పనులలో గిరిజన సంక్షేమ శాఖ వర్కింస్పెక్టర్ శివ తీరుతో కొందరు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.. ఈ విషయాలను బయటకు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి మండలంలో 40 పాఠశాలలు నాడు నేడు పనులకు ఎంపికయ్యాయి. సుమారు రూ.7కోట్లతో ఈ పనులను చేపడుతున్నారు. వీటికి కావలసిన సామగ్రి అంతా స్వయంగా ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీలు వెళ్లి కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే అనంతగిరి మండలంలో మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా పరిస్థితి ఉంది. స్థానిక వర్క్ ఇన్స్పెక్టర్ తను చెప్పిన చోటనే సామగ్రి కొనాలని ఉపాద్యాయులపై వత్తిడి తెస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమగ్రికి కావలసిన చెక్కులను అందించినప్పటికి కూడా పూర్తి సామగ్రి పంపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పలువురు ఉపాధ్యాయులు ఈ విషయాన్ని బయటకు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.. అలాగే జరుగుతున్న పనులలో ను నాణ్యత ఉండటం లేదని గిరిజన సంగం నాయకులు గంగరాజు, మొస్యలు సైతం ఆరోపిస్తున్నారు. చాలా చోట్ల పనులు నాసిరకంగా ఉన్నాయని, జె ఈ పర్యవేక్షణ లేదని, పీస కమిటీ చేపట్టవలసిన పనులు గుత్తే దారుల ద్వారా చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఏపిఎస్పీ కానిస్టేబుల్‌కు కరోనా నిర్ధారణ

కొయ్యూరు : ఏపిఎస్పీ కానిస్టేబుల్‌కి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. ఈ నెల 8వ తేదీన గుంటూరు నుంచి కొయ్యూరు వచ్చిన ఏపి ఎస్పీ కానిస్టేబుల్ ముందస్తు జాగ్రత్తగా క్వారంటైన్‌లో ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం కరోనా లక్షణాలు కనిపించడంతో శ్వాబ్ సేకరించి వైద్య పరీక్షలకు పంపించారు. ఇందుకు సంబంధించిన రిపోర్టు సోమవారం రాగా అందులో కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. సోమవారం కొయ్యూరు సిఐ వెంకటరమణ, కొయ్యూరు, మంప ఎస్సైలు దాసరి నాగేంద్ర, సన్నిబాబుల ఆధ్వర్యంలో స్టేషన్ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. స్టేషన్ పరిసరాలు మొత్తం హైపో క్లోరైట్ ద్రావణం పిచికారి చేశారు.

## ఆటో బైక్ ఢీకొని ఒకరికి గాయాలు



సంఘటనా స్థలంలో క్షతగ్రాతుడు

కొయ్యూరు : కొయ్యూరు మండలం గజ్జుమానుపాకల వద్ద జరిగిన సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నర్సీపట్నం నుంచి కేడీపేట వైపు వెళ్తున్న ఆటో ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడగా బైక్ నడుపుతున్న మాడెం లోవ కుడి చెయ్యి విరగడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన లోవను చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### గ్రామ, వార్డు సచివాలయాలలో

## యూజర్ ఛార్జీల వసూలు రద్దు చేయాలి : సీపీఐ



సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయాలలో వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజల వద్ద నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేయాలని ఆలోచన వలన సామాన్య పేద ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. మీ సేవా కేంద్రాలలో యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్న పద్దతిలో సచివాలయాలలో వసూలు చేయాలని ఆలోచన విరమించుకోవాలని సీపీఐ కోరుతున్నది. కరోనా బాధితుల పట్ల నిర్లక్ష్యం లేకుండా వైద్య సేవలు అందించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో దేవాదయశాఖలో పనిచేస్తున్న ఒక కరోనా బాధితుడు జూలై 10వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు 108 అంబులెన్సు ఫోన్ చేయగా వస్తున్నాం వస్తున్నాం అని రాత్రి పొద్దుపోయే వరకు రాకపోవడంతో ఇటు ఇంటికి వెళ్ళలేక అంబులెన్స్ రాక ఫుట్ పాత్ మీదనే కూర్చోవలసి వచ్చింది. స్థానికులు అల్పాహారం అందించి సహాయ పడ్డారు. అధికారులు ఎట్టకేలకు 11వ తేదీ శనివారం సాయంత్రం ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్.టి.టి) వచ్చి నగరంలో మధురవాడలో గల గాయిత్రి హాస్పటల్ కు తరలించారు. పైన తెలిపిన రెండు అంశాల పైన తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ కోరారు.

## గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

గాజువాక : రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా గాజువాక తీర్చుదిద్దుతానని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 64వార్డు కొత్త దిబ్బపాలెంలో సోమవారం 50లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు,నేను ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దు తానని అన్నారు.


అనంతరం స్థానికులతో సమస్యలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి ధర్మాల శ్రీను, ఈఈ వేణుగోపాలరావు, ఏఈ అచ్చుతరావు, వైకాపా నేతలు కదిరి తాతారావు, కదిరి భూలోకు, అన్నవరం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

## చెరువును తలపిస్తున్న కర్రివారి వీధి



అనకాపల్లి : ఆదివారం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని మురుగు కాలువలన్ని ఎల్లయ్య పంట కాలువలో కలవడం వలన ఒక్కసారిగా ఈ కాలువ యేరులైపారి కర్రివారివీధి శివారు ప్రాంతల ఇళ్ళలో మధ్యలోకి రావడంతో కాలని వాసులందరు భయాందోళనతో వున్నారని తెలుగు దేశం పార్టీ అర్బన్ కార్యదర్శి బిఎస్ఎంకే జోగినాయుడు తెలిపారు. ఇది వర్షకాలం కావడం వలన మలేరియా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఏవిధమైన నీరు నిలువుంటే దోమలు పెరిగి మలేరియా వ్యాదులు వస్తాయన్నారు. సంబంధించిన వ్యాథులు వస్తాయి అన్న జివియంసి వారు,ఆ పంట కాలువలోని మురుగు నీరుంతా ఇళ్ళ మధ్యలోకి వచ్చి ఒక చెరువును తలపించే విథంగా పరిస్తితి ఉందన్నారు. వెంటనే జీవి అధికారులు మోటర్ తో మురుకినీటిని తోడించి కాలనీ వాసులను ఆదుకోవాలన్నారు. పెద్ద వర్షం ఎప్పుడు వచ్చిన ఇది పరిస్తితి నెలకొంటుందన్నారు. ఎల్లయ్య కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వలన పట్టణంలో కాలువలన్నీ వ్యర్థాలతో యల్లయ్య కాలువ కొట్టుకొచ్చి లోతట్టుప్రాంతంలో చేరి, చెరువును గుర్తుకు తెస్తున్నాయని జోగినాయుడు చెప్పారు. ఇప్పటికైనా జీవిఎంసీ అధికారులు కాలువను శుభ్రం చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు.

శానిటైజర్ బ్లీచింగ్ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి మల్లేశ్వరరావు కర్రి సన్యాశి అప్పారావు పిళ్ళా రామఅప్పారావుకర్రి అచ్చి నాయుడు పాల్గొన్నారు.

పద్మాపురం పంచాయతీ సింపుల్‌కూడా గ్రామానికి

## 50మందికి పైగా జాబ్‌కార్డులు లేక అవస్థలు?



అరకులోయ : మండలంలోని పద్మాపురం పంచాయతీ సింపుల్ కూడా గ్రామంలోని 50 కుటుంబాలకు పైగా జాబ్ కార్డులు లేక ఉపాధి పనులు రాకపోవడం లేదని అలాగే బండ్లగూడ గ్రామంలో 27 మందికి ఉపాధి కూలీలు ఉపాధి పనులు రాక కరోనా కష్టకాలంలో ఉపాధి కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.

ఆ గ్రామానికి సందర్శించి అడిగి తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో సురేంద్ర సిపిఎం మండల నాయకులు జై భగత్ ఆయా గ్రామాల వాలంటీర్లు లచ్చు పురుషోత్తం ఆధ్వర్యంలో...

అరకులోయ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఎపిఓ కు వినతిపత్రం సమర్పించారు. ఏపీవో స్పందించి జాబ్కార్డులు తప్ప కుండా కల్పిస్తామని తెలిపారు.

## అభివృద్ధే లక్ష్యంగా జగన్ - అమర్



ఆళ్ల నాగేశ్వరరావు

అనకాపల్లి : రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మో హన్‌రెడ్డి అనకా పల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అనకాపల్లి పట్టణ వైసఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అదికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా రన్నారు. అతి చిన్న వయసులో నుండే నాయకత్వ లక్షణాలతో అమర్‌నాథ్ ముందుకు సాగుతున్నారన్నారు. కోవిడ్ 19 మహ మ్మారీ ప్రపంచ దేశాలను వణికిస్తుంటే ఆంధ్ర ప్రదేశ్‌ను చూసి గర్వపడే విదంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అని చెప్పక తప్పదన్నారు. సిపిఐ నారాయణను జగన్మోహన్ రెడ్డిని దమ్మున్న నాయ కుడని చెప్పడం ఇందుకు నిదర్శనన మన్నారు. 104, 108 ఆరోగ్య శ్రీలోకి కరోనా వంటి పథకా లతో ప్రజలకు బరోసా కల్పిస్తున్నా రని, చెప్పారు.

కోవిడ్ స్మర్ట్ మోబైల్ వాహనాలు ప్రజల వద్దకు వెళ్లి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ ఆరు గంటలలో ఫలితాలు వచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కు తుందన్నారు. అలాగే ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతున్నం దున కరోనా విభాగాన్ని రేబాక పాలిటెక్నిక్ కాలేజీకి మార్చేందుకు అమర్‌నాథ్ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## దోసూరులో ఇ-పంట నమోదు కార్యక్రమం



అచ్యుతాపురం : మండ లంలో దోసూరు పంచా యితీలో సోమవారం ఈ-పంట నమోదు కార్య క్రమం ప్రారంభమైంది. వ్యవ సాయ, రెవిన్యూ శాఖ సంయు క్తంగా పాల్గొన్న ఈ కార్య క్రమంలో విహెచ్‌వి వెంకటప్పారావు మాట్లాడుతూ ఇ-పంట నమోదు ద్వారా పంటలు నమోదు చేసుకుంటేనే రైతులకు పంటల భీమా, పంటల నష్టపరిహారం, కనీస మద్దతు ధర, ఉచిత వ్యవ సాయ బోర్లు, ప్రకృతి విపత్తుల సహాయం వంటి ప్రభుత్వం అందించే పథకాలు అమలవు తాయన్నారు. ఇ-పంట నమోదు వివరాలు గ్రామ సచివాలయం రైతు భరోస కేంద్రాలలో ప్రదర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఆర్ లక్ష్మి , రైతులు గండి రాజు , గండి అప్పారావు, గండి కృష్ణరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

### మూడోరోజు కొనసాగిన

## మాస్కులు, శానిటైజర్‌లు పంపిణీ



అనకాపల్లి : పట్టణ వ్యాప్తంగా విస్తరిస్తున్న కరోనా మహమ్మారి నివారణకు ఉపయోగపడే మాస్కను శానిటైజర్ లను సోమవారం జై అనకాపల్లి సేన ఆధ్వర్యంలో పట్టణంలోని గవరపాలెం, కశింకోట మండలంలోపంపిణీ చేశారు ఈ సందర్భంగా బొడ్డేడ మధు, ఉత్తా డా రామరాజు తదితరులు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించే తమ నాయకుడు కొణతాల సీతారామ్ ఆదేశాల మేరకు కరోనా వ్యాధి నివారణకు ఉపయోగపడే మాస్కులు శానిటైజర్ లను పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. కరోనా మహమ్మారి అదుపులోకి వచ్చేవరకూ తమ నాయకుడు కొణతాల సీతారామ్ ఆదేశాల మేరకు పట్టణ వ్యాప్తంగా అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో దాడి బుజ్జి, షేక్ ఉమ్మర్, దిలీప్, కాండ్రేగుల రామచంద్రరావు, కాండ్రేగుల కిరణ్, సునీల్ పెద్ద సంఖ్యలో సీతారాం అభిమానులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో కల్లాలకు రహదారి నిర్మాణం

**- ఆదర్శంగా నిలిచిన ఎం అలమండ గ్రామస్తులు**

దేవరాపల్లి : ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తమకు అవసరమయ్యే రహదారిని తామే నిర్మించుకున్నారు. ఎటువంటి ప్రభుత్వ సహాయాన్ని ఆశించకుండా గ్రామస్తులు చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టి అందరికీ దర్శంగా నిలిచారు. ఇది మారుమూల గిరిజన ప్రాంతం అనుకుంటే పొరపాటే మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలంలోని ఎమ్. అలమండ గ్రామంలో ఈ రహదారి నిర్మాణం జరిగింది. వీరిని అందరూ స్ఫూర్తిగా తీసుకుంటే ప్రభుత్వం నిధులు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసే అవసరం లేదనిపిస్తోంది. మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి ఆధ్వర్యంలో సిరపరపు, బొడ్డు , శెట్టి బలిజ్జి,యాదవ, మునసీబు వారి కల్లాలకు సంబంధించిన ప్రజలు సుమారు రూ.ఒక లక్షయాభై వేల రూపాయలు చందాలుగా కూడబెట్టి, ఊరు నుంచి కలానికి వెళ్లే మూడు కిలోమీటర్ల మేర రహదారిని శుభ్రం చేసి స్వయం శ్రమదానంతో రోడ్డు నిర్మించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సన్యాసినాయుడు, సిరపరపు గంగాధరరావు,సీర రమణ, సిరపరపు రమణ (నాగభూషణం )గురె రమణ( జంగమయ్య) బొడ్డు కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సాగుకు సన్నద్ధమవుతున్న రైతు

**- అనుకూలిస్తున్న వాతావరణం**
**- రైవాడ జలాశయంలో పుష్కలంగా నీరు**



దేవరాపల్లి : ఖరీఫ్ వరి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలించడంతో నారు మడులు కళకళ లాడుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో పొలాల్లోకి నీరు సంవృద్ధిగా చేరింది. దీనితో రైతులు పొలం పనులకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఆదివారం దేవరాపల్లిలో రెండు సెంటిమీటర్ల వర్షం కురిసింది. ఇదిలా ఉండగా రైవాడ జలాశయం అత్యధిక నీటిమట్టం 114. 00 మీటర్లు కాగా ప్రస్తుతం 111.40 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో సాగునీటికి ఎటువంటి డోకాలేదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 2.500 హెక్టార్ల లో వరి సాగు చేపట్టేందుకు రైతులు సంసిద్ధమైనట్టు అధికారులు చెబుతున్నారు. మండలంలోని 5250 మంది రైతులు 1665. 51క్వింటల్లా వరి విత్తనాలను ఆర్ కె ద్వారా కొనుగోలు చేశారు.వరి రకాలు స్వర్ణ, తరంగిని, ఆర్ జెఏ ఎల్ , సోనా మసూరి, సాంబమసూరి, పుష్యమి, నెల్లూరు సన్నాలు, తృతి రకాలు కొనుగోలు చేయగా ఇందులో పుష్యమి, ఆర్ జెఏ ఎల్, రకాలు సరిగా వరి నారు మడులు నాటక పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతు భరోసా కేంద్రం నుంచి కొనుగోలు చేసిన ఈ రెండు రకాల విత్తనాలు సరిగ్గా మొలక ఎత్తకపోవడం తో పూర్తిస్థాయిలో నాట్లు వేసేందుకు నారుమడి సరిపోవడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కునే నాథుడే కరువయ్యారు అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఇళ్ళకు సప్త వర్ణ స్టిక్కర్లు



శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ 19 ఇంటింటి సర్వేలో భాగంగా ఇళ్ళకు ప్రతి వారం ఒక రంగు స్టిక్కర్ ను అతికించాలని జిల్లా కలెక్ట్ జె నివాస్ ఆదేశించారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన జారీ చేస్తూ సప్త వర్ణ ప్రక్రియ ప్రారంభం కావాలని అన్నారు. సప్త వర్ణ ప్రక్రియ స్టిక్కర్లు అన్ని మండలాల ప్రత్యేక అధికారి తీసుకుని ఇంటింటి సర్వేలో భాగంగా ఇళ్ళకు అతికించాలన్నారు. ఇళ్ళను తనిఖీలో భాగంగా వారానికి ఒక రంగు స్టిక్కర్ ను అతికించాలని పేర్కొన్నారు. కోవిడ్ లో భాగంగా జిల్లాలో ఫీవర్ సర్వే జరుగుతోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వస్తున్నారని వారికి పూర్తి సమాచారం అందించి సహకరించాలని కలెక్టర్ అన్నారు. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, విరేచనాలు, వాసన, రుచి తెలియకపోవడం వంటి ఏ లక్షణం ఉన్నా తక్షణం తెలియజేయాలని ఆయన కోరారు. లక్షణాలు ఉన్నవారు తక్షణం పరీక్షలకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్న వారి వివరాలు సైతం అందించాలని పేర్కొన్నారు. ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించి వైరస్ వ్యాప్తి నిరోధంలో భాగస్వామ్యం కావాలన్నారు. 60 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు, వివిధ వ్యాధులతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, చేతులు సబ్బుతో గాని, శానిటైజర్ తో గాని శుభ్రపర్చుకోవాలని, భౌతిక దూరం పాటించాలని ఆయన కోరారు. ప్రజలు అనవసరంగా బయట తిరగరాదని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. జిల్లాలో సామాజిక వ్యాప్తి జరుగుతోందని ప్రజలు గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కంటైన్మెంటు జోన్లలో ప్రజలు సూచనలను పక్కాగా పాటించాలని ఆయన పేర్కొన్నారు. నిత్యావసరాలు, తాగు నీరు, పాలు, పెరుగు వంటి పదార్థాలు అందేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు.

కంటైన్మెంటు జోన్లలో ప్రతి ఒక్కరి నమూనా సేకరించి పరీక్షంచాలని ఆదేశించారు. ప్రజలు కరోనా వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని కోరారు. ప్రజలు వివక్ష చూపుతారనే సామాజిక భయంతో కరోనా లక్షణాలు ఉన్నప్పటికి పరీక్షలకు రాకుండా ఉండరాదని పిలుపునిచ్చారు. పరీక్షలకు ఎంత త్వరగా ముందుకు వస్తే అంత మంచిదని అన్నారు. కరోనా పాజిటివ్ గా గుర్తిస్తే వెంటనే చికిత్స అందుతుందని పేర్కొన్నారు. శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, పలాస, పాలకొండ తదితర ప్రాంతాల్లో లాక్ డౌన్ అమలు అవుతుందని కలెక్టర్ చెప్పారు.

## బ్రాందీ షాపులో చోరీ

**- 7.52 లక్షల నగదు అపహారణ**



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శివారున హెూటల్ కరుణాకుమార్ వద్ద బెండపూడి గ్రామానికి చెందిన బ్రాందీ షాపులో ఆదివారం రాత్రి కొంత మంది గుర్తుతెలియని దుండగులు షాపుకు ముందు గేటుకు వేసిన తాళం కప్పను పగులు గొట్టి లోపల బీరువాలో ఉన్న మూడురోజుల అమ్మకం తాలూకా నగదు మరియు క్వార్టర్ బాటిల్ కేసు ఒక్కటి దోచుకొని వెళ్లినట్టు సమాచారం తెలియండంతో తుని సర్కిల్ లోని తొండంగి మండలం ఒంటిమామిడి పోలీసు సిబ్బంది తో పాటు ఎక్సైజ్ సిబ్బంది సంఘట జరిగిన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేయగా షాపులో సుమారు రూ.7.52 లక్షలు నగదు అపహరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు.షాపు యొక్క సుపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నైట్ వాచ్ మెన్ ను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తొండంగి ఎస్సై విద్యాసాగర్ తెలిపారు.

# ఈ నెల 14 నుండి 20 వరకు వారం రోజులుపాటు ఆపరేషన్ ముస్కాన్

**- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్**



విజయనగరం జిల్లాలో "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాన్ని జూలై 14 నుండి 20 వరకు నిర్వహించనున్నట్లుగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్ సోమవారం తెలిపారు. రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్, ఐపిఎస్ ఆదేశాలతో సిఐడి విభాగం అదనపు డిజి శ్రీ పి.వి. సునీల్ కుమార్, ఐపిఎస్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పోలీసు అధికారులకు, ఐసిడిఎస్, చైల్డ్ లైను అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కోవిడ్ 19 వైరస్ విశ్వ వ్యాప్తం కావడంతో వీధి బాలలు, అనాధలు, చిన్న చిన్న పనులు చేసే కూలీలుగా మారిన బాలల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని, వారిని సంరక్షించే బాధ్యతను చేపట్టి, వారి రక్షణకు, పునరావాసానికి చర్యలు చేపట్టాలన్నారు. బాలల హక్కులకు ఎటువంటి విఘాతం లేకుండా, వారిని ప్రేమపూర్వకంగా అక్కున చేర్చు కోవాలని, జువినల్ జస్టిస్ చట్టంనిబంధనలు మేరకు సిడబ్ల్యుసి, చైల్డ్‌లైను సహకారంతో 'ఆపరేషను ముస్కాన్'ను నిర్వహించాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీమతి బి.రాజకుమారి మాట్లాడుతూ - సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజను కేంద్రాల్లో బాలురు, బాలికల కొరకు వేరు, వేరుగా ఐసోలేషను వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. సబ్ డివిజను పరిధిలో ప్రత్యేక బృందాలను పోలీసులు, సిడబ్ల్యుసి, చైల్డ్ లైను, అసిస్టెంట్ లేబరు కమీషనరులతో ఏర్పాటుచేయాలన్నారు. ఈ బృందాలు జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు ఇండస్ట్రీస్, వర్కు షాపులు, ఇటుక బట్టీలు, పేపరు బాయ్‌లు, వీధుల్లో బిచ్చమెత్తే బాలలను గుర్తించి, వారి హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ బృందాల పని తీరును సంబంధిత డిఎస్పీలు పర్యవేక్షించి, తనకు నివేదించాల్సిందిగా డిఎస్పీలను ఆమె ఆదేశించారు. కోవిడ్ 19 వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్నకారణంగా దాడులు నిర్వహించేటప్పుడు పోలీసు అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మాస్కులను తప్పనిసరిగా ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులను శభ్రం చేసుకొనేందుకు శానిటైజర్లును వెంట ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. పట్టుబడిన బాలలకు కోవిడ్ 19 నిర్ధారిత పరీక్షలను నిర్వహించేందుకు మొబైలు బృందాలును ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను జిల్లా ఎస్పీ కోరారు. కోవిడ్ 19 పరీక్షల నివేదికలు వచ్చేంత వరకు బాలలను ఐసోలేషను వార్డుల్లో సంరక్షించాలన్నారు. ఇందుకోసం ఎన్‌జిఓల సహకారంతో ప్రత్యేకంగా ఐసోలేషను వార్డులను ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేసే మంచాల మధ్య దూరం ఉండే విధంగా చూడాలన్నారు. అంతేకాకుండా, ఐసోలేషను గదులను, తలుపులు, కిటికీలు, గడియలను పూర్తి స్థాయిలో శానిటేషను చేయాలన్నారు. పరీక్షల నివేదికల్లో పాజిటివ్‌గా ఎవరికైనా నిర్ధారణ అయితే వారిని ప్రత్యేకశ్రద్ధతో చికిత్స అందించే ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నెగిటివ్ వచ్చిన బాలలకు కౌన్సిలింగు నిర్వహించి, చదువు కొనేందుకు ఏర్పాట్లు చేయాలని, వారి తల్లిదండ్రులకు అప్పగించే విధంగాచర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పోలీసు అధికారులు, సిడబ్ల్యుసి, చైల్డ్ లైను అధికారులను ఆదేశించారు. అదనపు డిజి పివి సునీల్‌కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సుకు విజయనగరం డిఎస్పీ పి.వీరాంజనేయ రెడ్డి, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ బి. మోహనరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, పిడి ఐసిడిఎస్ రాజేశ్వరి, డిపిఓ బి. బాల భాస్కర రావు, డిసిఎల్ ఆనందరావు, పిఓ ఐసిడిఎస్ ఎస్.చిట్టిబాబు, డిసిఆర్ బిసిఐ బి. వెంకటరావు, ఎస్బీ సిఐ ఎన్. శ్రీనివాసరావు, బాలల హక్కుల సంఘం అధ్యక్షులు బి.వి. లక్ష్మణరావు, సభ్యులు పి. చిట్టిబాబు, జెజెబి సభ్యులు కరణం జనార్ధనరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బలమైన, స్థితిస్థాపక, 'ఆత్మా నిర్భర్ భారత్' కోసం, వాణిజ్య సంస్థలకు ఒక ముఖ్యమైన పాత్ర ఉంది: పియూష్ గోయల్

**బొంబాయి వాణిజ్య మండలి 184వ వార్షిక సర్వ సభ్య సమావేశంలో ప్రసంగించిన వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి**

న్యూఢిల్లీ : కోవిడ్-19 ప్రపంచాన్ని మార్చింది, కాని భారతీయ ప్రజలు, వ్యాపారాలు, పరిశ్రమలు ఈ సంక్షోభానికి లొంగలేదనీ, స్థితిస్థాపకత యొక్క ప్రత్యేకమైన లక్షణంతో నిలబడి, పరిస్థితిని ఎదుర్కోవటానికి ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకోవడానికి ఇవి కొత్త మార్గాలను నిరంతరం అన్వేషిస్తున్నాయనీ, కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు మరియు రైల్వేల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం న్యూఢిల్లీ లో పేర్కొన్నారు. దేశంలో అతి పురాతనమైన సంస్థల్లో ఒకటైన, బొంబాయి వాణిజ్య మరియు పరిశ్రమల మండలి 184వ వార్షిక సర్వ సభ్య సమావేశంలో, ఆఫీసు బేరర్లు మరియు సభ్యులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ గోయల్ మాట్లాడుతూ, భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మరియు భారతదేశంలో కోవిడ్ పరిస్థితులతో పోరాడటానికి సిద్ధంగా ఉండటానికి, పి.పి.ఈ. లను ఉత్పత్తి చేయడం, ఐ.సి.యు. పడకలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, ఐసోలేషన్ సదుపాయాలు, మాస్కులు, ఇతర పి.పి.ఈ.ల తయారీలో భారతీయ పరిశ్రమలు మరియు వాణిజ్య సంస్థల పాత్రను ప్రశంసించారు. భారతదేశం ఇప్పుడు పిపిఇలను ఎగుమతి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. అన్ లాక్ ప్రారంభమైన పరిస్థితుల్లో, సరకు రవాణా, విద్యుత్తు వినియోగం పెరగడంతో, భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా మెరుగుపడుతోంది. సహేతుకమైన స్థాయి నిర్వహణ కార్యక్రమాలతో తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఎగుమతులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. కోవిడ్ కు ముందు మరియు కోవిడ్ తరువాత ప్రపంచాలు భిన్నంగా ఉంటాయనీ, కోవిడ్ తరువాత ఉత్తమమైన ప్రపంచానికి మనం సిద్ధమవుతున్నామని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ అనంతర ప్రపంచంలో, భారతదేశం ఒక దేశంగా, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని, ఉత్పత్తిని పెంచడం, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడం, అధిక ఆర్థిక వ్యవస్థల కోసం ప్రయత్నించడం, సరకు రవాణా విధానాలు, పోటీ ధర మరియు వినూత్న పద్దతులను ఉపయోగించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని శ్రీ గోయల్ సూచించారు. వృద్ధిని పెంపొందించడానికి, ఎక్కువ ఉపాధి అవకాశాలతో యువతకు ఉద్యోగాలు కల్పించ డానికి, ప్రపంచంతో బలంగా నిమగ్నమవ్వడానికి, ప్రపంచానికి తలుపులు మూసివేయకుండా, భారతదేశాన్ని స్వయం సమృద్ధి "ఆత్మ నిర్భర్ భారత్" గా రూపొందించడానికి ప్రభుత్వం మరియు వాణిజ్య సంస్థలు కలిసి పనిచేయాలని, ఆయన పేర్కొన్నారు. ఆటో విడి భాగాలు, తోలు ఉత్పత్తులు, ఔషధాలు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తుల వంటి నిర్దిష్ట రంగాలలో ప్రత్యేకత కలిగిన మన భారతీయ పరిశ్రమలు భారతీయ తయారీని ప్రోత్సహించే భారీ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. "వ్యాపార సూచికలను సులభతరం చేయడానికి మరియు సరళీకృతం చేయడానికి, పరిశ్రమల కోసం ఏక గవాక్ష అనుమతులు మరియు స్వీయ-నియంత్రణ నిర్మాణాలకు బలమైన యంత్రాంగాన్ని నిర్మించడానికి అనువుగా చేసే ప్రయత్నాలకు సహాయం చేయడానికి మరియు సహకరించడానికి బొంబాయి వాణిజ్య, పరిశ్రమల మండలిని నేను ఆహ్వానిస్తున్నాను" అని పియూష్ గోయల్ చెప్పారు. బలమైన, స్థితిస్థాపక భారతదేశ నిర్మాణానికి, వాణిజ్య సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషించవలసిన అవసరం ఉందని, శ్రీ గోయల్ అభిప్రాయపడ్డారు. దేశంలోని పురాతన వాణిజ్య సంస్థలలో ఒకటిగా ఉన్న బొంబాయి వాణిజ్య, పారిశ్రామిక మండలి 184వ సర్వ సభ్య సమావేశం ఒక ముఖ్యమైన సంఘటనగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని యువత యొక్క అపారమైన సామర్థ్యాలను ఉపయోగించడం ద్వారా భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించగలదని ఆయన తమ ప్రసంగాన్ని ముగిస్తూ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరీక్షా సమయాల్లో 130 కోట్ల మంది భారతీయుల స్థితిస్థాపకతను గోయల్ ప్రశంసించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'టెలి-స్పందన'

## విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్



విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు 'టెలిస్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్., సోమవారం నిర్వహించారు. 'టెలిస్పందన' కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు, జిల్లా పోలీసు కార్యాలయంలో 08922276163 ద్వారా 10 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ-కరోనా వ్యాధి వ్యాప్తి కారణంగా ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంను తాత్కాలికంగా నిలుపుదల చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రతీ సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు 'టెలిస్పందన' నిర్వహిస్తున్నా మన్నారు. కరోనా వ్యాప్తి తీవ్రంగా ఉన్న కారణంగాను, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, టెలి స్పందన కార్యక్రమాన్నినిర్వహించి, ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. ఇకపై ప్రజలెవ్వరూ సోమవారం నాడు ఎస్పీ కార్యాలయానికి రానవసరం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. 'టెలిస్పందన'కు ఫోను ద్వారా వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ విని, పరిశీలించి పరిష్కారం నిమిత్తం, సంబంధిత అధికారులను ఆదేశించారు. "టెలిస్పందన" కార్యక్రమంకు వచ్చిన కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు. పార్వతీపురం, జగన్నాథపురంకు చెందిన ఆర్.మహేశ్వరరావు జిల్లా ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తను ఏలూరుకు చెందిన ఒకతను తనకు తెలిసిన 10 మంది వ్యక్తుల వద్దనుండి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్దనుండి రూ. 1,20,000/-లు తీసుకొని మోసగించినట్లు, అతని పై చర్య తీసుకొని వారికి న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాల్సిందిగా పార్వతీపురం టౌను ఎస్.ఐను ఆదేశించారు. విజయనగరం, వి.టి.అగ్రహారంకు చెందిన జి.సత్యన్నారాయణ మూర్తి జిల్లా ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు డెంకాడ మండలం, బడ్డవల గ్రామపరిధిలో 30 సెంట్లు భూమి ఉన్నదని, సదరు భూమిని టి.రాము అనే వ్యక్తి ఆక్రమించుకొన్నారని, తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాల్సిందిగా డెంకాడ ఎస్.ఐను ఆదేశించారు. గరివిడి మండలం, కుమరాం గ్రామానికి చెందిన ఎ.సతీష్ జిల్లా ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తను చీపురుపల్లికి చెందిన ఎమ్.రమణకు అప్పుగా రూ. 9,50,000/- ఇచ్చానని, తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వడంలేదని, సదరు రమణ వద్దనుండి తన డబ్బులు ఇప్పించి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాల్సిందిగా గరివిడి ఎస్.ఐను ఆదేశించారు. విజయనగరం పట్టణం, బగ్గుల దిబ్బకు చెందిన ఒకామె జిల్లా ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన స్వంతపనిపై గుర్తు తెలియని వ్యక్తికి పేటిమ్ ద్వారా రూ. 7,80,000/-లు ఇచ్చానని, సదరు వ్యక్తి రెస్పాండ్ కావడంలేదని, తన డబ్బులు తనకు ఇప్పించి, తనకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి, ఫిద్యాదికి న్యాయం చేయాల్సిందిగా విజయనగరం 1వ పట్టణ సి.ఐని ఆదేశించారు. విజయనగరం పట్టణం, బి.సి.కోలనీకి చెందిన ఒకామె జిల్లా ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తను కె.పైడినాయుడు వద్ద నెలకు రూ. 5,000/-లు చీటీలు కట్టినట్లు, తను చీటీపాట పాడినప్పటికీ, తనకు డబ్బులు ఇవ్వడంలేదని, తన డబ్బులు ఇప్పించి, తనకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి, ఫిద్యాదికి న్యాయం చేయాల్సిందిగా విజయనగరం రూరల్ ఎస్ఐని ఆదేశించారు. విజయనగరం పట్టణం, ప్రదీప్‌నగర్‌కు చెందిన ఒకామె జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తూ తను ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ప్రాంతానికి చెందిన తిరుపతి, కమలమ్మలకు అప్పుగా రూ. 5,00,000/-లు ఇచ్చానని, తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వడంలేదని, తన డబ్బులు ఇప్పించి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాల్సిందిగా విజయనగరం1వ పట్టణ సి.ఐను ఆదేశించారు.

ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ స్వయంగా ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వెంటనే తనకు నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశించారు.

## జీసీసీ డీలర్ల సమస్య పరిష్కారానికి కోరుతూ తహశీల్దార్లకు వినతిపత్రం

అరకులోయ : విశాఖ ఏజెన్సీలో అరకులోయ మండలం లోని పనిచేస్తున్న జీసీసీ డీలర్లు తమ సమస్యలకు పరిష్కారం దిశగా కోరుతూ అరకులోయ మండల తాసిల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు ఇటీవల కాలంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టువంటి బియ్యం పప్పు ప్రజలకు సవ్యంగా ప్రతి కార్డు దారునికి అందిస్తున్న సేవ కరుణా కాలంలో కూడా ప్రతి కార్డు దారునికి సేవలం దిస్తున్న మాకు కమిషన్ ప్రభుత్వం నుండి రాకపోవడం వల్ల ఇటువంటి కష్టకాలంలో కుటుంబానికి ఆధారం లేకుండా చాలా ఇబ్బందికి గురి అవుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు మారుమూల గ్రామాల్లో సేవలందించి ఇబ్బంది పడుతున్న టువంటి మాకు ప్రభుత్వం స్పందించి రావలసిన కమిషన్ తక్షణమే విడుదల చేయాలని వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు సమర్పించారు.

## కవిత్వంలో యానాం ఎగరేసిన జెండా కవిసంధ్య

### రజతోత్సవ సంచిక ఆవిష్కరణ సభలో ప్రముఖ కవి కె.శివారెడ్డి

యానాం : తెలుగు కవిత్వంలో శిఖామణి ఎగురేసిన జెండా కవిసంధ్య అని కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత , సరస్వతి సమ్మాన్ కె శివారెడ్డి పేర్కొన్నారు . సోమవారం యానాం కు చెందిన ప్రముఖ కవి కళారత్న డాక్టర్ ఎ శిఖామణి సంపాదకత్వంలో వెలువడుతున్న కవిసంధ్య కవిత్వపత్రిక 25 వ రజతోత్సవ సంచికను జూమ్ వేదిక ద్వారా పలువురు సాహితీవేత్తల సమక్షంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం తెలుగు కవిత్వానికి ఒక శిఖామణి, దాట్ల దేవదానంరాజు , బొల్లోజు బాబా, సిహెచ్ రామ్ వంటి కవులు అందించిందన్నారు. తెలుగు సాహిత్యాన్ని యానాం వైపు చూసేలా చేశారని 1991 లో మొదలైన తన యానాం పర్యటనలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు.

పత్రికా సంపాదకత్వంలో శిఖామణి ప్రజాస్వామ్య దృక్పథాన్ని ప్రదర్శిస్తూ అన్ని భావజాలాలకు చోటు కల్పిస్తున్నారన్నారు . సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సాహిత్యకార్యక్రమాలకే పరిమితం అయిన కవిసంధ్య 2016 ఉగాది నుంచి యానాం కేంద్రంగా కవిత్వ పత్రికగా వెలువడుతుందని అనూహ్యంగా రజతోత్సవ సంచిక వరకు రావడం నూరు సంచికల ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. మంత్రి మల్లాడి కృష్ణారావు, అధ్యాపకుడు డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి సహకారం మరువ లేమన్నారు.

ఈ కార్యక్రమంలో యువకవులు అనిల్ డానీ, పుప్పాల శ్రీరాం కవులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, పాపినేని శివశంకర్, దర్భశయంన శ్రీనివాచార్యా, కొప్పర్తి, మధునాపంతుల, కుప్పిలి పద్మ . సీతారామ్, వినోదిని, యాకూబ్. ప్రసాదమూర్తి, బొల్లోజు బాబా ముమ్మిడి నాగప్రసాద్. పునుగు మట్ల ఆక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

## సిరి వెంకటేశ్వర డెవలపర్స్ తరుపున నిత్యావసర సరుకులు పంపిణీ



సీతమ్మధార : సిరి వెంకటేశ్వర డెవలపర్స్ ప్రై లిమిటెడ్ సంస్థ తరుపున కంపిని మేనేజింగ్ డైరెక్టర్ కె కె రాజు అద్వర్యం లో ఆ సంస్థ సిబ్బంది 150 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సీతమ్మధార లో సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ కరోన నేపద్యంలో లాక్ డౌన్ కారణంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు మూసివేయడం తో పేద మద్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నగదు ప్రోత్సాహం, నిత్యావసర సరుకులు ఉచితంగా అందించటమే కాకుండా అనేక రకాల సంక్షేమ పథకాలు గతంలో కంటే ముందు చెప్పిన దానికంటే మిన్నగా అమలు చేసి ప్రజలకు ఆదున్నారని, ఆయన స్ఫూర్తితో ఉత్తర నియోజకవర్గ లో అనేక కార్యక్రమాలు చేపట్టామని, అంతే కాకుండా మా వ్యాపార సంస్థ అయిన సిరి వెంకటేశ్వర డెవలపర్స్ నుండి కూడా అనేక కార్యక్రమాలు చేపట్టటం జరిగిందని, మరోసారి మా సంస్థ సిబ్బంది కి నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆర్ కె. రాజు( వాసు) తో పాటు జి ఎం లు , సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మరో 3 రోజుల పాటు వర్ష సూచన

విజయవాడ: రాష్ట్రంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసిమ జిల్లాలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావారణ కేంద్రం సోమవారం ప్రకటించింది. ఇవాళ ఉరుములు, మెరుపులుతో పాటు ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం, రాయలసీమ, దక్షిణ కోస్తా ఆంధ్ర జిల్లాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అంతేగాక భారీ నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

నేడు జిల్లాలో ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ పేర్కొంది.

బుధవారం రోజున మూడు జిల్లాలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది.

# కాపు ఉద్యమం నుంచి తప్పుకొంటా

## మాజీ ఎంపీ, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం



విజయవాడ: టీవీ కార్యక్రమాలు, సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శలపై మాజీ ఎంపీ, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆవేదన వ్యక్తం చేశారు. తాను కాపు ఉద్యమం నుంచి తప్పుకోవాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. పదవులు, డబ్బు కోసం తాను ఉద్యమం చేయలేదని.. కాపు జాతికి మంచి జరిగేలా ఎన్నో ప్రయత్నాలు చేశానని గుర్తు చేశారు. తనను విమర్శిస్తున్న వారు ముందుండి నడిచి.. కాపులకు బీసీ రిజర్వేషన్లు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు... "సోషల్ మీడియాలో నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలియదు. నేను ఉద్యమం చేయడానికి కారణం చంద్రబాబే. గతంలో ఆయన కాపులకు రిజర్వేషన్లు ఇస్తామన్నారు. నాపై విమర్శలు చేసేవాళ్లు డ్రైవర్ సీటులో కూర్చుని.. కాపులకు బీసీ రిజర్వేషన్లు తీసుకురావాలి"అని సోమవారం ఆయన బహిరంగ లేఖ రాశారు.

# సీఎం జగన్, సీఎస్ నీలం సాహ్నీలకు బాలకృష్ణ లేఖ



అమరావతి: సీఎం జగన్, సీఎస్ నీలం సాహ్నీలకు టీడీపీ నేత నందమూరి బాలకృష్ణ విడివిడిగా లేఖలు రాశారు. కొత్త జిల్లాల ఏర్పాటులో హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా మార్చాలని కోరారు. హిందూపురం జిల్లా కేంద్రమైతే అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉంటుందని సూచించారు. హిందూపురం నియోజకవర్గం మాల్గురులో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు. మాల్గురులో అందుకు సరిపడా భూమి అందుబాటులో ఉందన్నారు. సీఎం, సీఎస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నానికి బాలకృష్ణ లేఖలు రాశాలు.



అమరావతి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయం లో కలిసిన కేంద్ర మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా.కిల్లి కృపారాణి, డా.కిల్లి రమ్మోహరావు తదితరులు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.

# వ్యవస్థలను నాశనం చేయడం మీకు కొత్త కాదుగా!

## వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి



అమరావతి: 'వ్యవస్థ ఏదైనా అందులోకి ముందుగా తన వాళ్లను చొప్పించడం. తనకు అనుకూలంగా దాన్ని నాశనం చెయ్యడం. నిత్యం అనుకూల పత్రికలు, టీవీల్లో కనిపిస్తూ ఏదో పోరాటం చేస్తున్నట్లు బిల్డప్ ఇవ్వడం లాంటి టక్కుటమారాలన్నీ జనానికి తెలిసిపోయాయి' అంటూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి సోమవారం ట్వీట్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకూ మీ సంగతి పూర్తిగా అర్థమైందని పేర్కొన్నారు.

క్వాలిటీ ఎడ్యుకేషన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యా రంగం ప్రాధాన్యతను తెలుసుకున్నారంటూ విజయసాయి రెడ్డి మరో ట్వీట్‌లో తెలిపారు. క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందించేందుకు తీసుకున్న నిర్ణయాల్లో జగనన్న విద్యా కానుక కూడా ఒకటని పేర్కొన్నారు. ఈ పథకం కింద స్కూళ్లు తెరిచిన తొలి రోజే విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు అందిస్తుందని వెల్లడించారు.

# ఎంసెట్ సహా ప్రవేశ పరీక్షలు వాయిదా

## సెప్టెంబర్ మూడో వారంలో ఎంసెట్ నిర్వహణ

### మంత్రి ఆదిమూలపు సురేశ్



అమరావతి: కరోనా మహమ్మారి ప్రబలుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీలో ఎంసెట్ సహా అన్ని రకాల ప్రవేశ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు సోమవారం మంత్రి ఆదిమూలపు సురేశ్ ప్రకటించారు. కరోనా నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సూచనతో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

సెప్టెంబర్ మూడో వారంలో ఎంసెట్ నిర్వహిస్తామని, దీనికి సంబంధించిన పరీక్షా తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. జాతీయ ఎంట్రన్స్ పరీక్షలకు ఆటంకం కలగకూడదనే ఈ నిర్ణయానికొచ్చినట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించిన అన్ని అంశాలపై సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

సమస్యలను పరిష్కరించేందుకు రెగ్యులేషన్ మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందన్నారు.

ఆన్‌లైన్ కోర్సుల విధివిధానాలను త్వరలోనే రూపొందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# రోటరీ క్లబ్ వారి బ్లడ్ డొనేషన్ క్యాంపు



భీమునిపట్నం : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈస్ట్ పాయింట్ కాలనీ లో గల విశాఖ ఫంక్షన్ హాల్ లో నూతనంగా విశాఖ రాజధానిగా ఏర్పాటు కాబోతున్న రాజధాని ప్రాంతంలో లైన్స్ క్లబ్ నూతన శాఖను ప్రారంభించబోతున్నట్లు వాసుపల్లి జానకిరామ్ తెలిపారు. హుదూద్ తుఫాను టైములో లయన్స్ క్లబ్ వారు అనేక రకముల సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు మనోధైర్యం కల్పించారని, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటి క్యాన్సర్ హాస్పిటల్ విశాఖపట్నం లో నెలకొల్పిన ఘనత లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారికి దక్కుతుందని అన్నారు, బ్లడ్ డొనేషన్ క్యాంపు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయటం, లాక్ డౌన్ సమయం లో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు సహాయ సహకారాలు అందించారని జానకిరామ్ తెలిపారు. అటువంటి స్వచ్ఛంద సంస్థలు రాజధాని ప్రాంతంలో కూడా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశంలో ఏర్పాటు చేసినట్లు వాసుపల్లి జానకిరామ్ తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు లో వాసుపల్లి జానకి రామ్ రక్తదానం చేశారు. భీమిలి శివారు కాపులుప్పాడ కేంద్రంగా "వైజాగ్ క్యాపిటల్" పేరుతో లయన్స్ క్లబ్ వారి నూతన శాఖను ప్రారంభించి త్వరలో కార్యవర్గం ను ఎన్నిక చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ భీమిలి కోస్ట్ ప్రెసిడెంట్ సూర్య శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎవిఎస్ఆర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శివరాజు, కెప్టెన్ కాళీ ప్రసాద్, గుర్రాల శ్రీనివాస్, వినీత్ జైన్, పిన్నింటి ఆదిమూర్తి యాదవ్, రాజేటి బసవ కృష్ణ మూర్తి, సుంకర దిలీప్, దుర్గా ప్రసాద్, చెరుకు తోట సుధాకర్, రఘు, రాం తదితరులు పాల్గొన్నారు.

### పద్మనాభుడి ఆలయ నిర్వహణ

# ట్రావెన్‌కోర్‌కే

## తీర్పు వెల్లడించిన సుప్రీం



దిల్లీ: కేరళలోని ప్రముఖ అనంత పద్మనాభస్వామి ఆలయ నిర్వహణ వివాదం ఓ కొలిక్కి వచ్చింది. ఈ ఆలయ నిర్వహణ బాధ్యత ట్రావెన్‌కోర్ రాజకుటుంబానికే ఉండటాన్ని భారత అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. ఆలయ నిర్వహణపై రాజకుటుంబానికి ఉన్న హక్కులను సమర్థిస్తూనే.. తదుపరి నిర్వహణ బాధ్యత కూడా వారికే అప్పగిస్తూ నిర్ణయం ప్రకటించింది. దీనిపై ఇప్పటికే త్రివేండ్రం జిల్లా న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని నియమించి ఆలయ వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. కొత్త కమిటీ ఏర్పాటయ్యే వరకూ ప్రస్తుత కమిటీ కొనసాగుతుందని సుప్రీం స్పష్టం చేసింది. అనంత పద్మనాభస్వామి దేవాలయం నేలమాళిగల్లో భారీ నిధి నిక్షేపాలు ఉన్నాయన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ట్రావెన్‌కోర్ రాజకుటుంబమే ఈ నిధులను కాపాడుకుంటూ వస్తోంది. అయితే, కొంతకాలం క్రితం వీటి నిర్వహణపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని సుప్రీంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీంతో ట్రావెన్‌కోర్ కుటుంబసభ్యులు సుప్రీంను ఆశ్రయించారు. తాజాగా సుప్రీం కోర్టు ఆలయ నిర్వహణ బాధ్యతలు రాజకుటుంబానికే ఉండటాన్ని సమర్థించింది.

# విజయనగరం జిల్లాలో పమాదకర స్థితిలో కరోనా

విజయనగరం: జిల్లాలో పమాదకర స్థితిలో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ హరిజవహర్ లాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో రెండు రోజులు సంపూర్ణ లాక్‌డౌన్ విధిస్తామని, ప్రజలు అందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. జిల్లాను కరోనా వణికిస్తోంది. పల్లె, పట్టణాల్లోనూ వైరస్ వ్యాప్తి చెందుతోంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతాపం చూపుతోంది. కేసులు అనూహ్యంగా పెరుగుతున్నాయి.

ఒకేసారి అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. మృతులు పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. మరింత అప్రమత్తంగా ఉండాలని.. జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# క్వారంటైన్ విధానంలో ఏపీ ప్రభుత్వం మార్పులు

అమరావతి: ఇతర రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే వారికి విధించే క్వారంటైన్ విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కలెక్టర్ల సూచనల మేరకు క్వారంటైన్ విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలను హైరిస్క్ ప్రాంతాలుగా వర్గీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ రెండు రాష్ట్రాలను లోరిస్కు ప్రాంతంగా నిర్ధారించిన ప్రభుత్వం, ప్రస్తుతం కరోనా కేసుల సంఖ్య తీవ్రస్థాయికి చేరటంతో ఈ రెండు రాష్ట్రాలను హైరిస్కు ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించింది. విదేశాల నుంచి ఏపీకి వచ్చేవారికి 7 రోజుల క్వారంటైన్ తప్పనిసరి అని ప్రభుత్వం పేర్కొంది.

గల్ఫ్ నుంచి వచ్చిన వారికి 14 రోజుల క్వారంటైన్ 7 రోజులకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ఏపీకి తిరిగివచ్చి క్వారంటైన్ లో ఉన్న వారికి 5వ రోజు, 7 రోజున కోవిడ్ టెస్టు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విమాన ప్రయాణికులకు ర్యాండమ్‌గా పరీక్షలు నిర్వహించాలని, 10 శాతం మందిని గుర్తించి ర్యాండమ్‌గా కరోనా టెస్టులు చేయాలని ఆదేశించింది. విమానాశ్రయాల్లోనే స్వాబ్ టెస్టులు చేయాల్సిందిగా ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. వారందరికీ 14 రోజుల హోమ్ క్వారంటైన్ వెసులుబాటు కల్పించాలని స్పష్టం చేసింది. రైళ్ల ద్వారా ఏపీకీ వచ్చే వారిలోనూ ర్యాండమ్ గా టెస్టులు చేయాలని ప్రభుత్వం పేర్కొంది. 14 రోజుల హోమ్ క్వారంటైన్ తప్పనిసరి చేయాల్సిందిగా ఆదేశాలు జారీచేసింది.

రహదారి మార్గం ద్వారా ఏపీలోకి ప్రవేశించే చోట బోర్డర్ చెక్ పోస్టుల వద్దే స్వాబ్ టెస్టులు చేయాల్సిందిగా ఆదేశాలిచ్చింది.



తెలంగాణ, కర్ణాటక మినహా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులకు 14 రోజుల హోం క్వారంటైన్‌లో ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీకి వచ్చేందుకు స్పందన యాప్ ద్వారా ఈ-పాస్ కు దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర సరిహద్దుల వద్ద కరోనా పాజిటివ్ గా తేలిన వ్యక్తులను తక్షణం వేరు పరిచి కోవిడ్ ఆస్పత్రులకు తరలించాలని సూచనలు జారీ చేసింది.

హోమ్ క్వారంటైన్ చేసిన వ్యక్తుల కదలికల పై గట్టి నిఘా గుర్తించేందుకు ఏఎన్ఎం లు, గ్రామ వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలని ఈ మేరకు కలెక్టర్లకు రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేఎస్. జవహర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులు కోవిడ్-19 ఆసుపత్రులుగా ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్



విశాఖపట్నం : మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కోవిడ్-19 ఆసుపత్రులుగా ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, పెదవాల్తేర్ లోని ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రి, ప్రభుత్వ మానసిక ఆరోగ్య వైద్య శాల, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రులను సోమవారం ఆయన సందర్శించి ఈ ఆసుపత్రులను కోవిడ్-19 ఏర్పాటు చేసేందుకు పడకలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ఆసుపత్రుల్లో అవసర మైన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇ.ఎన్.టి. ఆసుపత్రిలో స్వాబ్ సేకరణ, రిజిస్ట్రేషన్ ఏవిధంగా చేస్తున్నదీ పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఆక్సిజన్ ఏ విధంగా సరఫరా జరుగుతున్నది పరిశీలించారు. సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి. అరుణ్ బాబు, కోవిడ్-19 రీజనల్ కో-ఆర్డినేటర్ డా. పి.వి. సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 * Phone : 2564353, Fax : 0891-2569004 * e-mail: vijayabhanudaily@gmail.com